నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
12 ఫిబ్రవరి 2017

లేచింది మహిళా లోకం



















చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ప్రశ్న : అమెరికా నుంచి అందరినీ తరిమేస్తానని ట్రంప్ ప్రతిన చేయడం ఎంతవరకు సమంజసం ప్రపంచంలో ఎక్కడైనా ఎవరైనా తమ ప్రతిభకు ఆధారంగా ఉద్యోగం పొందడంలో తప్పేముంది.

మీరన్నది నిజమే ట్రంప్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన నాటి నుంచి అమెరికాలో ఉన్న ఇతర దేశాలవారందరిలోను భయం నెలకొన్నది. ఎప్పుడు ఎలాంటి ఆదేశాలు వస్తాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొని ఉంది. తమను ఇక్కడినుంచి పంపించివేస్తారేమోనన్న భయం మెండుగా ఉంది. ఇది మన భారతీయుల్లో ఇంకా ఎక్కువగా ఉంది.

ట్రంప్ అధికారంలోకి వచ్చాక తీసుకున్న ఆకస్మిక నిర్ణయమేమీ కాదిది. ఎన్నికల్లో ఆయన అమెరికా ప్రజలకు చేసిన వాగ్దానం. అమెరికాలో అమెరికన్లకు దక్కాల్సిన ఉద్యోగాలు ఇతరులు కొల్లగొట్టుకుపోతున్నారన్న భావన అధికంగా ఉంది. దాన్ని గ్రహించే ఆయన ఎన్నికల్లో స్థానికతను ప్రధానాంశం చేసి ప్రచారం చేశారు. విజయం సాధించారు.

అయితే ఈ నిర్ణయం వల్ల పెద్దగా భయాందోళనలు చెందాల్సిన అవసరం ఏమీ లేదు. అమెరికాలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవారికే ఇబ్బందంతా... ఇదెక్కడయినా ఉండేదే...

ఇక మీరన్నట్లు ప్రతిభ ఉన్నవారు ఎక్కడైనా రాణిస్తారు. అమెరికాలో అమెరికా వాసులకు దక్కాల్సిన ఉద్యోగాలను ప్రతిభ పేరుతో ఇతరులు కొల్లగొట్టడం సరికాదు. మన భారతదేశాన్ని తీసుకుంటే ఇక్కడ చదువుకుని అమెరికా వెళ్ళి కంపెనీలు పెడుతున్నారు. ఇక్కడి వారికేదో చిన్నా చితక ఉద్యోగాలిస్తూ సంపదనంతా అమెరికాలోనే ఉంచుకుంటున్నారు. దీనివల్ల అమెరికాలో దేశంలో సామాజిక పరిస్తితులు పూర్తిగా మారిపోతున్నాయి. ఏ దేశం వెళ్లినా ముందు ఆ దేశ ప్రజల ఆదరణను చూరగొనాలి. వీరుక్కడుంటే మంచిది అనే భావన తెప్పించుకోవాలి.కానీ అక్కడలా జరగడం లేదు. అందుకే అమెరికన్‌లలో ఉన్న భావనను ఆసరాచేసుకునే ట్రంప్ ఎన్నికల నినాదంలో స్థానికత అంశాన్ని జోడించి విజయం సాధించారు.

ఇక ఆయన ఎక్కువగా ఉగ్రవాద దేశాలపైనే దృష్టి సారించారు. ఉగ్రవాదాన్ని పెంచి పోశిస్తున్న దేశాలనుంచి తమ దేశంలోకి వచ్చేవారిపట్ల కఠినంగా ఉండాలని భావిస్తున్నారు. ఇండియాతో స్నేహపూర్వకంగానే ఉంటారు కాబట్టి ఇప్పట్లో ఇండియన్స్ కు వచ్చే నష్టమేమీ లేదు.

అయితే ఇక్కడి నుంచి అక్కడివెళ్ళి కంపెనీలు పెట్టి అమెరికావారికి సేవచేసే బదులు ఆ కంపెనీలేవో ఇక్కడే పెడితే లక్షలాది మందికి ఉపాధి లభిస్తుంది. మన దేశం కూడా ఆర్ధికంగా నిలదొక్కుకుని అమెరికాకంటే అగ్రభాగాన నిలబడుతుంది కదా..

తమిళనాడులో కుర్చీ రాజకీయాన్ని ఏ రకంగా చూస్తున్నారు. అక్కడ శశికళ, పన్నీరు సెల్వం లు అధికారంకోసమే పాకులాడుతున్నారు తప్ప .. ప్రజలబాదలు పట్టించుకోవడం లేదని పిస్తుంది. దీనిపై ఏ మంటారు.

అవును తమిళనాడులో కుర్చీ రాజకీయం జోరుగా సాగుతున్నది. జయలలిత మరణం తరువాత ఎవరు ముఖ్యమంత్రి కావాలన్న దానిపైనే నేతలు దృష్టి సారించారు. ఆమెకు తానే విధేయుడిని కాబట్టి నమ్మిన బంటును కాబట్టి తనకు ముఖ్యమంత్రి పదవి దక్కాలన్నది పన్నీర్‌సెల్వం వాదన.. తానే జయ వారసురాలినని శశికళ విశ్వాసం అమ్మ కు నచ్చిన నెచ్చెలి కాబట్టి ఆమె సీటు నాదే అంటుంది. కానీ ఇద్దరు నేతలు ప్రజలను మరిచిపోయారు. ప్రజల కోసం ఆలోచించడమే లేదు. ముఖ్యమంత్రి పదవి ఎవరికి కివ్వాలన్నది ప్రస్థుతం గవర్నర్ కోర్టులో ఉంది. అలాగని గవర్నర్ ఇష్టానుసారంగా వ్యవహించే అధికారం లేదు. రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సి ఉంటుంది. పిట్టపోపిట్టపోరు పిల్లి తీర్చిందన్నట్లు ఈ ఇరువురి కొట్లాటను తనకు అనుకూలంగా మలుచుకునేందుకు బిజెపి శతవిధాలా ప్రయత్నిస్తున్నది.

తమకేమీ సంబంధం లేదంటూనే ఈ అంశాన్ని సాగదీస్తున్నది. ఇప్పటికైనా గవర్నర్ విద్యాసాగర్‌రావు గారు దీనిపై ఓ నిర్ణయం ప్రకటించాలి. పన్నీర్‌సెల్వం రాజీనామా చేశాడు కాబట్టి దాన్ని ఆమోదించి శశికళను పిలిసి బలనిరూపణ చేసుకోమని చెప్పవచ్చు.

అయితే పన్నీర్‌సెల్వం ఆపద్దర్మ ముఖ్యమంత్రిగా ఉన్నారు. మంత్రి మండలి అలాగే కొనసాగుతుంది కాబట్టి కొన్నాళ్ళు ఆయననే కొనసాగింవచ్చు. ఏది చేసినా బహిరంగంగా ప్రకటించాలి తప్ప ఇలాతప్పించుకు తిరగడం గవర్నర్ స్థానంలో ఉన్న విద్యాసాగర్ రావు కు తగదు. జయలలిత ఆనారోగ్యంతో ఉన్నప్పటి నుంచి తమిళనాడులో పాలన అటకెక్కింది. ఆమె చనిపోయిన తరువాత కొత్త ప్రభుత్వంలో పాలన ప్రారంభమవుతుందని అనుకుంటుండగా ఈ అధికార మార్పిడి గొడవతో పాలన మరింత వెనక్కు వెళుతుంది. ఇప్పటికైనా నేతలు అధికారలాలస నుంచి బయటకు వచ్చి ప్రజా పాలనపై దృష్టి సారించాలి. తమిళనాడు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. వీరిద్దరినీ పక్కనపెట్టి అన్నా డిఎంకె శాసనసభా పక్షం కొత్త నాయకుడ్ని ఎన్నుకుంటే ఇంకా బాగుంటుందేమో....

మెయిల్ అడ్రస్
SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

లెజెండ్



అంతరిక్షంలో ఉండే రేణువుల మీద అన్ని దిశల నుండి కిరణాలు పడుతుంటాయి. ఇప్పుడు రెండు రేణువులు ఒక దాని నీడ మరో దాని మీద పడేటంతగా సన్నిహితం అయ్యాయి అనుకుందాం. ఇప్పుడు ఆ రేణువులకి బయటి వైపున కాంతి ఒత్తిడి, లోపలి వైపున కాంతి ఒత్తిడి కన్నా ఎక్కువగా ఉంటుంది. ఆ కారణం చేత అవి ఇంకా దగ్గరగా వస్తాయి. అలా దగ్గరవుతున్న కొలది వాటి మధ్య గురుత్వాకర్షణ పెరిగి వాటి సమాగమనం మరింత వేగవంతం అవుతుంది. సూర్యుడు ఆ విధంగా రూపొందితే, మరి గ్రహాల మాటేమిటి? అవి ఎలా పుట్టాయి? 1755 లో ఇమాన్యుయెల్ కాంట్ , మరియు 1796 లో పియర్ సిమొన్ ద లాప్లాస్ లు ఈ ప్రశ్నకి సమాధానాల కోసం తొలి ప్రయత్నాలు చేశారు. ఇద్దరిలో లాప్లాస్ వర్ణన మరింత వివరంగా ఉంది.

లాప్లాస్ నీహారికా సిద్ధాంతం

సౌరమండలం యొక్క ఆవిర్భావాన్ని గురించిన సిద్ధాంతాల తీరు ఆ విధంగా ఉండేది. కాని ఈ సిద్ధాంతాలతో ఎన్నో చిక్కు సమస్యలు తలెత్తాయి. ఉదాహరణకి అత్యంత బలహీనమైన గురుత్వాకర్షణ యొక్క ప్రభావం వల్ల అంత విరళమైన వాయు రాశి సంఘనితం కావడం ఎలా సాధ్యమో అర్థం కాలేదు. తదనంతర కాలంలో ఈ సంఘననానికి కారణమైన మరో ప్రక్రియని కూడా శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. అదే కాంతి చేసే ఒత్తిడి.

లాప్లాస్ వర్ణన ప్రకారం ఆరంభ దశలోనే విశాల ధూళి మేఘం పరిభ్రమిస్తూ ఉంటుంది. అది కుచించుకుంటున్న కొద్దీ దాని పరిభ్రమణ వేగం హెచ్చవుతూ ఉంటుంది. దానికి సారూప్యంగా స్కేటింగ్ చేస్తున్న వ్యక్తిని తీసుకుందాం. ఒక వ్యక్తి స్కేటింగ్ చేస్తూ చేతులు చాచి తన చుట్టూ తాను గిర్రున తిరుగుతున్నాడు అనుకుందాం. ఇప్పుడు మెల్లగా చేతులు దగ్గరికి తీసుకుని ఛాతీకి ఆనించుకుంటే, అతడి ఆత్మభ్రమణ వేగం పెరుగుతుంది. దానికి కారణం కోణీయ ద్రవ్య వేగం యొక్క నిత్యత్వమే . కోణియ ద్రవ్య వేగం వస్తువు యొక్క ద్రవ్యరాశి మీద, దాని వేగం మీద, భ్రమణాక్షం నుండి దాని దూరం మీద ఆధారపడుతుంది. భ్రమణాక్షం నుండి దూరం తగ్గినప్పుడు, ఆ తగ్గుదలని పరిపూరించడానికి వేగం పెరుగుతుంది. ఆ విధంగా తన అక్షం మీద ధూళి మేఘం వేగంగా పరిభ్రమిస్తున్నప్పుడు, దాని భూమధ్య రేఖ నుండి పదార్థం విసరివేయబడసాగంది, పదార్థం నష్టం కావడం వల్ల కొంత కోణీయద్రవ్యవేగం తగ్గింది. అందువల్ల ఆ ధూళి మేఘం మరి కొంచెం నెమ్మదించింది. దాని గురుత్వాకర్షణకి లోనై మరింత కుంచించుకుంది, దాంతో మళ్లీ వేగం పెరిగి మళ్లీ కొంత ద్రవ్యరాశిని బయటికి విసిరేసింది.ఆ విధంగా కుంచించుకుంటున్న సూర్యుడి చుట్టూ వలయాలుగా ద్రవ్యరాశి విస్తరంచింది. ఆ వలయాలు ఇంకా ఇంకా కుంచించుకుని గ్రహాలుగా మారాయి. ఆ గ్రహాల నుంచి కూడా అదే విధంగా పదార్థం వెలువడి వలయాలుగా మారి, దాని నుండి ఉపగ్రహాలు ఏర్పడ్డాయి. ఇదీ లాప్లాస్ సిద్ధాంతం.

లాప్లాస్ ప్రతిపాదించిన ఈ నీహారికా సిద్ధాంతం సౌర మండలం యొక్క ప్రధాన రూపురేఖలని బాగానే వివరిస్తున్నట్టు అనిపించింది. కొన్ని చిన్నచిన్న విషయాలని కూడా ఆ సిద్ధాంతం వివరించగలిగింది.

ఉదాహరణకి సాటర్న్ చుట్టూ ఉండే ధూళి వలయాలు ఆ విధంగా ఏర్పడినవే కావచ్చు. వాటిలోని ద్రవ్యరాశి మొత్తాన్ని కలుపుకుంటే పెద్ద ఉపగ్రహమే ఏర్పడుతుంది. అలాగే మార్స్, జూపిటర్ కక్ష్యల మధ్య స్థిరకక్ష్యలో సూర్యుడి చుట్టు తిరిగే గ్రహశకల వలయం ఒకటి ఉంది. అందులోని పదార్థం కూడా గ్రహంగా ఏర్పడకుండా మిగిలిపోయిన పదార్థం యొక్క అవశేషమే కావచ్చు. ఇక వీటికి తోడు సూర్యుడి శక్తికి మూలం నెమ్మదిగా సాగే దాని సంకోచమే ననే హెల్మ్ హోల్జ్, కెల్విన్ మొదలైన వారి భావనలు కూడా ఈ రకమైన చింతనకి వత్తాసు పలుకుతున్నట్టు ఉన్నాయి.

పందొమ్మిదవ శతాబ్దంలో అధికభాగం ఈ నీహారికా సిద్ధాంతమే చలామణి అయ్యింది. కాని శతాబ్దం ముగిసే లోపే ఆ సిద్ధాంతంలో దోషాలు కనిపించసాగాయి. 1850లో జేమ్స్ క్లార్క్ మాక్స్వెల్ అనే భౌతిక శాస్త్రవేత్త సాటర్న్ చుట్టూ ఉండే వలయాలని గణితపరంగా విశ్లేషిస్తూ ఓ కొత్త విషయాన్ని కనుక్కున్నాడు. ఒక వస్తువు నుండి విసిరివేయబడ్డ వాయుపదార్థం ఎప్పుడూ చిన్న చిన్న రేణువుల్లా మాత్రమే ఘనీభవించగలదని నిరూపించాడు. సాటర్న్ చుట్టూ ఏర్పడ్డ వలయాలు అలంటివే నన్నాడు. అవన్నీ కలిసి ఓ సంఖనిత రాశిగా, ఓ కఠినమైన పెద్ద వస్తువుగా ఎన్నటికీ మారలేవని, అలా మారక ముందు ఆ పదార్థాన్ని విక్షేపించిన వస్తువు యొక్క గురుత్వాకర్షణ కొత్తగా ఏర్పడుతున్న వస్తువుని ఛిన్నాభిన్నం చేస్తుందని సిద్ధాంతీకరించాడు.

ఈ పరిణామాలలో కోణీయ ద్రవ్యవేగానికి కూడా ఓ ముఖ్యపాత్ర ఉంది. ద్రవ్య రాశి దృష్ట్యా చూస్తే సౌర మండలంలో ఒక 0.1% మాత్రమే ఉండే గ్రహాల కోణీయ ద్రవ్యవేగం మాత్రం సౌరమండలం యొక్క మొత్తం కోణీయద్రవ్యవేగంలో 98% కలిగి ఉంటాయట! సౌరమండలంలో మొత్తం కోణీయద్రవ్యవేగంలో జూపిటర్ కోణీయ ద్రవ్యవేగమే 60% ఉంటుంది. సౌరమండలానికి మూలమైన ఆదిమ నీహారిక యొక్క కోణీయద్రవ్యవేగంలో చాలా చిన్న భాగం మాత్రమే సూర్యుడిలో మిగిలి ఉంది. ఆ నీహారిక యొక్క కోణీయద్రవ్యవేగంలో ఇంచుమించు అంతా ఆ విధంగా దాని నుండి వెలువడ్డ వలయాలలోకి ఎలా ప్రవేశించింది? ఇది ఇలా ఉండగా జూపిటర్, సాటర్న్ గ్రహాల విషయంలో ఈ సమస్య మరింత విడ్డూరంగా కనిపించింది. చుట్టూ బోలెడు ఉపగ్రహాలు తిరుగుతూ, చిన్న తరహా సౌరమండలాలలా విలసిల్లే ఈ రెండు గ్రహాలూ, సౌరమండలం లాగానే రూపొందాయి అనుకుంటే, మరి ఈ గ్రహాల విషయంలో, అధిక శాతం కోణీయ ద్రవ్యవేగం గ్రహంలోనే ఉంటూ, ఉపగ్రహాలలో చాలా తక్కువ భాగమే ఉండడం కనిపిస్తుంది. ఈ విచిత్రానికి కారణం ఎవరికీ అర్థం కాలేదు.

శిశువు హాయిగా నిద్రించే ఉయ్యాల, మృతుడు శాశ్వతంగా నిద్రించే సమాధి, ఈ రెంటిపైనా మెరిసే తార మానవుడి ఆశ. -అరవింద యోగి

నవకవిత్వం

ఆజన్మాంతం వరమే...

అమ్మతనం పాతబడదు
అమ్మ భాష మరుగుపడదు
తేనెకన్నా మధురం
విరుల కాన్న సుందరం
తరతరాల కీర్తి కిరీటం మాతృభాష!...

వర్షించే తమస్సు మేఘం
ఉదయించే ఉషస్సు వేకువ
గట్టుపై చేసే పాలపిట్ట అరుపు
చెట్టుపై కూసే కోకిల కూత
అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఒక్కటే!...

కడుపు మండించే ఆకలి
సిరులు పండించే పొలాలు
ఏనాటివైనా...
మౌళిక భావనలో మార్పులేమీ లేవు!...

పరభాషా వ్యామోహంలో పడి
పాతదంటూ...
ప్రయోజనం శూన్యమంటూ...
వట్టి పిట్ట కథలు వినొద్దు
మాతృ భాషకు మచ్చ తేవద్దు!...

విలువైన విద్యాభ్యాసానికి
మాతృ భాషే సరైన పునాది
కాదని కాలరాస్తే
కోరుకున్న వికాసం సమాధే!...

కొత్తనీటిని తనలో కలుపుకొని
కదిలి వెళ్లే జలధి.. మాతృ భాష
తెలుగు వారికే కాదు
మానవాళికే మేలు చేసే
మహోన్నత తరువు.. మాతృ భాష!...

– కొండూరు వెంకటేశ్వరరాజు,
గూడూరు, నెల్లూరు జిల్లా

రన్నింగ్ వాయిస్

పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షికలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంకరేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.



వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంత గానో బాగున్నాయి.వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–వెంకట్, గొల్లపూడి

'కూని'రాగాలు

కీలకంగా ఉండటానికి ప్రయత్నించు..!
మరణంలో బ్రతికేందుకు యత్నించు..!!

సాగుతుందని సమస్యలతో సరసమాడకు..!
సానుభూతితో కాలయాపన చేయమాకు..!!

మానవీయతే అన్నిటికన్నా ఘనమైనది..!
తృప్తిపొందుటే జీవితానికి కావలసినది..!!

నాగరికతతో వెర్రితలలు వేయడం మానాలి..!
ఆధునికతంటే ఉనికిని కోల్పోవడం కాదనాలి..!!

మనసుతో అధ్యయనం వయసును కాపాడుతుంది..!
వయసుతో పరాచికం కాలంలో వంచింపబడుతుంది..!!

- కూనిరెడ్డి శ్రీనివాస్

పనిష్మెంట్

వెంకట్రావ్: నీ భార్య మీద నువ్వెప్పుడైనా అరిచావను కో.... అప్పుడు ఆవిడ ఏం చేస్తుంది?
సుబ్బారావ్: తనేం చేయదు, నేనే ఆరోజు వంట చేయాల్సి వస్తుంది.

మానేసి...

వెంకట్రావ్: ఈ మధ్య మా ఆవిడ తెలుగు డైలీ సీరియల్స్ చెత్తగా ఉన్నాయని అంటోంది
రాజారావ్: అయితే అవి చూడటం మానేసిందా?
వెంకట్రావ్: మానేసింది. కానీ అర్థం కాకపోయినా తమిళం, మలయాళం సీరియల్స్ చూడ్డం మొదలెట్టింది.


ప్రేమించట్లేదేమో?

శ్రీరాం: 'లలిత నన్ను ప్రేమించడం లేదనిపిస్తుందిరా!
ఉపేంద్ర: ఏం...అలా అని చెప్పిందా?
శ్రీరాం: ఆవేశంలో ఉన్నపుడు నీకోసం కొండమీద నుండి దూకమన్నా దూకుతాను, సముద్రంలో ఈదమన్నా ఈదుతాను అంటే ఆ పనులన్నీ చేసి చూపించమంది.

ఆ మాత్రం తెలియదా?


'ఉప్మాలో ఇంత పొడవైన వెంట్రుక వచ్చింది . అంటే దీనర్థం ఏంటయ్యా?' కోపంగా అడిగాడు అప్పారావ్. 'ఆ మాత్రం తెలియకపోతే ఎలా సార్..అది ఆడవాళ్లు చేసిన ఉప్మా' తాపీగా బదులిచ్చాడు సర్వర్.

ఫన్‌చ్ నారు











ద ప్రొఫెషనల్, ఏల్ఫ్ ఫిక్షన్, మిస్టర్ అండ్ మిసెస్ స్మిత్, కొల్లెటరాల్ లాంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో హిట్లు ఇచ్చిన రచయిత లక్ బెన్సన్ అందిస్తున్న మరో చిత్రమే త్రీ డేస్ టు కిల్. ప్రాణాలకు తెగించి బాధ్యతాయుతంగా తన విధులను నిర్వర్తించే అధికారిగా ఒకవైపు, కుటుంబ సంబంధాలను నిలువుకోవడానికి ప్రయత్నించే తండ్రిగా మరోవైపు హీరో పడిన సంఘర్షణను ఈ చిత్రంలో చూడవచ్చు.


3 డేస్ టు కిల్

మూవీ: 3 డేస్ టు కిల్
తారాగణం: కెవిన్ కాస్నర్, అంబర్ హర్డ్, హెయిలీ స్టెన్‌ఫోర్డ్
ఫొటోగ్రఫీ: థెర్రీ అర్బోగాస్ట్
రచన, సహ నిర్మాత: లక్ బెన్సన్
దర్శకుడు: మాగీ

కథ: త్రీ డేస్ టు కిల్ చిత్రంలో– టెర్రరిస్టులకు ఆయుధాలు అమ్ముతున్న అక్రమ ఆయుధాల వ్యాపారి వోల్ఫ్‌కు కుడి భుజమైన అల్బినోను పట్టుకోవడానికి అనుభవజ్ఞుడైన సి.ఐ.ఏ. ఏజెంట్ రెన్నర్ తన మనుషులతో కాపు వేస్తాడు. అయితే అల్బినో ఒక ఏజెంట్‌ను గుర్తుపట్టి, ప్రమాదాన్ని శంకించి కాల్పులు జరుపుతూ పారిపోతాడు. ఈ బీభత్సంలో రెన్నర్ అల్బినోను గాయపరిచి, ఆకస్మిక అస్వస్థతతో అపస్మారకంలోకి వెళ్ళిపోతాడు.

బ్రెయిన్ కాన్సర్ ఊపిరితిత్తుల దాకా పోవడంతో ఇంకా మూడు నెలలకంటే ఎక్కువగా రెన్నర్ బతకడని వైద్యులు తేల్చివేస్తారు. తను చేస్తున్న ప్రమాదకరమైన ఉద్యోగం గురించి రెన్నర్ భార్యాపిల్లలకు తెలియకుండా జాగ్రత్త పడతాడు. దాంతో అతని భార్యాపిల్లలు దూరమవుతారు. ఇక తన అంతిమ జీవితం భార్యాపిల్లలతో గడపాలని రెన్నర్ పారిస్‌కు వస్తాడు. అక్కడ రెన్నర్ వేరుగా, అతని కుటుంబం వేరుగా బతుకుతుంటుంది. రెన్నర్ తన అపార్ట్‌మెంట్‌కు వెళ్ళేసరికి అప్పటికే ఒక ఆఫ్రికన్ కుటుంబం దాన్ని ఆక్రమించుకుని వుంటుంది. వాళ్ళు నెలలు నిండిన తమ కూతురు ప్రసవించిన తర్వాతనే వెళ్ళిపోతామంటారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే వాళ్ళు తమ అశక్తతను వెళ్ళబుచ్చుతారు. చేసేది లేక రెన్నర్ వాళ్ళతో కలిసి ఉండిపోవాల్సి వస్తుంది.

తమను వదిలి అయిదు ఏళ్ళ తర్వాత వచ్చిన రెన్నర్‌ను చూసి భార్య క్రిస్టినా, కూతురు జోరూ పట్టించుకోరు. క్రిస్టినా వ్యాపార నిమిత్తం వేరే దేశానికి వెళ్ళాల్సి వుండటంతో, కూతురు జోరూని కనిపెట్టుకుని ఉండమనీ, ఈ సాకుతో ఆమెకు దగ్గరకమ్మని చెప్పి వెళ్ళిపోతుంది.



అంతలో అతడ్ని వెతుక్కుంటూ వచ్చిన సిఐఏ అధికారిణి వివి, రెన్నర్‌ను పిలిచి వోల్ఫ్‌ను కనుక్కొని చంపమని ఆదేశిస్తుంది. దానికి బదులుగా బ్రెయిన్ కాన్సర్ జయించడానికి చేసిన ప్రయోగాత్మకమైన మందును ఇస్తాననీ, దానివల్ల అతని జీవితాన్ని పొడిగించుకోవచ్చని చెబుతుంది. రెన్నర్ ఈ ఆఫర్‌ను సంతోషంగా ఒప్పుకుంటాడు. వోల్ఫ్ జాడ కనిపెట్టాలంటే ముందుగా వాడి కుడి భుజమైన అల్బినోను పట్టుకోవాలి. అల్బినో జాడ తెలియాలంటే వాడి అక్కౌం టెంట్‌ను, అక్కౌంటెంట్ నుండి వివరాలు తెలు సుకోవాలంటే వాడి డ్రైవర్ని ట్రాప్ చేయా లని ప్లాన్ వేస్తాడు.

వివి ఇచ్చిన ఒక డోస్ మందుతో అనేక చిత్త భ్రమలను రెన్నర్ ఎదుర్కోవాల్సి వస్తుంది. గుండె దడ తట్టుకోవడానికి అల్కహాల్ తీసుకో వాల్సి వస్తుంది. ఇంకో వైపు రెన్నర్ తన కూతు రుకు దగ్గర కావడానికి ప్రయత్నిస్తాడు. ఆమె స్కూల్ ప్రాబ్లమ్స్ తీరుస్తాడు. క్రమంగా ఆమె మనసు చూరగొని భార్యకు కూడా సంతోషాన్ని కలిగిస్తాడు.

అక్కౌంటెంట్‌ను బంధించి అల్బినో రహస్యాలు తెలుసుకుంటాడు. దాని ద్వారా వాళ్ళను ట్రాప్ చేసి, వాళ్ళు పయని స్తున్న కారును పేల్చివేయడంతో వోల్ఫ్, అల్బినో సబ్‌వేలోకి వస్తారు. అక్కడ వాళ్ళను చంపబోయి రెన్నర్ తల తిరిగి పడిపోతాడు. రెన్నర్ అనారోగ్యం గురించి బాగా తెల్సిన అల్బినో, రెన్నర్‌ను రైలు కింద వేసి చంపబోయి తనే చచ్చిపోతాడు. దాంతో వూల్ఫ్ పారి పోగా రెన్నర్ ఆసుపత్రికి చేరతాడు.

జూరూ బాయ్‌ఫ్రెండ్ తండ్రి ఇచ్చిన పార్టీకి కుటుంబంతో సహా రెన్నర్ వస్తాడు. ఆ తండ్రి వోల్ఫ్ వ్యాపార భాగస్వామి అని తెలుసుకుని ఆశ్చర్యపడతాడు. ప్రమాదాన్ని గుర్తించిన వోల్ఫ్ తన మనుషులను దాడికి ఉసిగొల్పగా, అది విఫలమై అంతా రెన్నర్ చేతిలో చనిపోతారు. వోల్ఫ్‌ను చంపబోయి తల తిరిగి పడిపోయిన రెన్నర్‌కు, వివి పిస్తోల్ ఇచ్చి చంపమంటే, నా భార్యకు ఇచ్చిన మాట ప్రకారం ఎవర్నీ చంపనంటాడు. అప్పుడు వివి, వోల్ఫ్‌ను కాల్చి పారేస్తుంది. మొత్తానికి రిటైరయిన రెన్నర్ తన భార్యా పిల్లలతో బీచ్ హౌస్‌లో గడపడం, తనకు బహుమతిగా వచ్చిన కాన్సర్ మందును చూస్తుండగా సినిమా ముగుస్తుంది.

పాత్రల పరంగా అంతా బాగా నటించినా, నాయక పాత్రధారి రెన్నర్‌గా కెలిన్ కాస్నర్ మరిచిపోలేని నటనను ప్రదర్శించారు. భార్యాపిల్లల అభిమానాన్ని చూరగొనే వ్యక్తిగా చూపిన ఆరాటం ఒకవైపు, అస్వస్థతతో దుండగులను ఎదుర్కొనే పట్టుదల, నిస్సహాయత బాగా ప్రదర్శించారు. ఈ సెంటిమెంట్ యాక్షన్ చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా వుండి ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

ఇదొక ఫ్రెంచ్–ఆమెరికన్ యాక్షన్ థ్రిల్లర్. ఇది బాక్సాఫీస్ పరంగా షుమారు 52 మిలియన్ డాలర్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది.

పాత్రల పరంగా అంతా బాగా నటించినా, నాయక పాత్రధారి రెన్నర్‌గా కెలిన్ కాస్నర్ మరిచిపోలేని నటనను ప్రదర్శించారు. భార్యాపిల్లల అభిమానాన్ని చూరగొనే వ్యక్తిగా చూపిన ఆరాటం ఒకవైపు, అస్వస్థతతో దుండగులను ఎదుర్కొనే పట్టుదల, నిస్సహాయత బాగా ప్రదర్శించారు. ఈ సెంటిమెంట్ యాక్షన్ చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా వుండి ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.











బహుముఖ ప్రజ్ఞాశాలి బలిజేపల్లి


తెలుగు నాటక, చలనచిత్ర చరిత్రల్లో బహుముఖ ప్రజ్ఞాదురంధరత కలిగిన అగ్రశ్రేణి సాహితివేత్తలు ఎవరు అని ప్రశ్న వస్తే అందులో మొదటగా గుర్తుకువచ్చేది బలిజేపల్లి లక్ష్మీకాంత కవి. తెలుగు నాటకం మీద, నాటక కళాకారుల మీద ఈ దశాబ్దపు మొదటి భాగంలో గౌరవం పెరగడానికి కారణం ఒకటి అని చెప్పుకోవచ్చు. స్వయంగా నాటక కర్తలే నటులుగా ప్రవేశం చెయ్యటం. అప్పటిదాకా ఆయా నాటకాల్లో పాత్రలు వేస్తున్నవాళ్ళు పండితులు కాకపోవటంవల్ల, అపశబ్దాలు, తప్పుడు విరువులు చోటు చేసుకునేవిట. కానీ వేదం వేంకటరాయ శాస్త్రిగారు, ధర్మవరం వారు, కోలాచలం వారు, బలిజేపల్లి మొదలయిన వారు తాము స్వయంగా రంగంలోకి దిగటంతో, నాటక రంగం కొత్తవెలుగుని చవి చూసింది. బలిజేపల్లి రచన చేసిన సినిమాలు – అనసూయ,జరాసంధ,మళ్ళీ పెళ్లి, వరవిక్రయం, భూకైలాస్, విశ్వమోహిని, జీవన్ముక్తి, బాలనాగమ్మ, తహసిల్‌దార్, బ్రహ్మరథం, రక్షరేఖ మొదలైనవి. వీటిలో మళ్ళీ పెళ్లి, వరవిక్రయం, బాలనాగమ్మ, తహసిల్ దార్, రక్షరేఖలో నటించారు కూడా.



లక్ష్మీకాంతం కవి స్వాతంత్ర్య సమరయోధుడు కూడా. గాంధీజీ అంటే ఆయనకు చాలా భక్తి ఉండేది. స్వాతంత్ర్య పోరాట సమయంలో రెండేళ్లు కారాగార వాసం కూడా అనుభవించారు. స్వరాజ్య రథము, స్వరాజ్య సమస్య అనే ఖండకావ్యాలు కూడా రచించారు. బలిజేపల్లి వారు తన నాటకల్లో లేని వ్యావహారిక భాషని , తాను రాసినా సినిమా పాటల్లో చొప్పించి ఎంతో అందమయిన పాటలని సృష్టించారు. లక్ష్మీకాంతం చాలా సినిమాలకు స్క్రిప్ట్ కూడా రాయటమే కాకుండా సినిమాల్లో నటించారు కూడా. ఆయన రచన చేసిన సినిమాలు మచ్చుకి కొన్ని – బ్రహ్మరథము,భూకైలాసము, ధ్రువ విజయము, సతీ అనసూయ, బాలనాగమ్మ, ముగ్గురు మరాటీలు. అలాగే గుణసుందరి, వరవిక్రయం సినిమాల్లో నటించారు కూడా. వరవిక్రయంలో ఆయన వేసిన సింగరాజు లింగరాజు పాత్ర ఆరోజుల్లో చాలా పేరు తెచ్చిపెట్టింది ఆయనకు.



జీవిత చరమాంకంలో కాళహస్తి రాజావారి ఆహ్వానం మీద శ్రీకాళహస్తి చేరుకుని, అక్కడి ప్రశాంత వాతావరణంలో ఇల్లు కట్టుకుని, శేష జీవితాన్ని మహాపుణ్య క్షేత్రమయిన ఆ శివసాన్నిధ్యంలో గడిపిన ధన్యజీవి బలిజేపల్లి లక్ష్మీకాంతం.



మాయామేయ జగంబె నిత్యమని సంభావించి, మోహంబునన్' – వేదాంతపరమైన ఈ పద్యం గ్రామీణుల గొంతులో కూడా ఇప్పటికీ, ఎప్పటికీ పలుకూతూనే ఉంటుంది. ఈ పద్యం 'సత్య హరిశ్చంద్రీయం' నాటకం కోసం శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి వ్రాసారు. కేవలం నాటకం కోసం ఇంత భావగర్భితమైన పద్యాన్నికవి వ్రాసారంటే అతనిలోనున్న వేదాంత జిజ్ఞాస ఎంత గొప్పదో చెప్పనవసరం లేదు. ఈ ఒక్క పద్యమే కాదు, హరిశ్చంద్రలోని పద్యాలన్నీ ఆణిముత్యాలే! శ్రీ బలిజేపల్లి లక్ష్మీకాంత కవి, పద్య నాటక రచయితయే కాదు, చక్కని నటుడు. అంతే కాదు. స్వాతంత్ర్య సమరయోధుడు. వారిలో ఒక మంచి నటుడుండటం వల్లే, హరిశ్చంద్ర నాటకం అంత రసవత్తరంగా తయారయ్యింది. వారు కూడా ఆ నాటకంలో నక్షత్రకుని పాత్రను అత్యద్భుతంగా పోషించేవారట! వీరి 'హరిశ్చంద్ర' నాటకం ద్వారా ఆ రోజుల్లో ఎంతోమంది నటులుగా ప్రఖ్యాతి గాంచారు. వారిలో ముఖ్యులు స్వర్గీయ డి.వి. సుబ్బారావు, మల్లాది సూర్యనారాయణ శాస్త్రి, బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి, పీసపాటి నరసింహమూర్తి గార్లు. నాకు ఊహ తెలిసిన తరువాత, నేను చూసిన మొదటి పద్య నాటకం హరిశ్చంద్ర. ఆ నాటకం అలానే, నా మస్తిష్కంలో నిక్షిప్తమైంది. తరువాతి రోజుల్లో కూడా ఎన్నోసార్లు ఆ నాటకాన్ని చూడటం తటస్థించింది. కేవలం, ఆ నాటకంలోని భావయుక్తమైన పద్యాల కోసమే ఆ నాటకాన్ని చూసాను. ఆయన సమకాలీన జీవితంలో ఎందరో మహా కవులున్నారు. అయితే వీరిని ఒక్కరిని మాత్రమే పేరు చివరన కవి అని తగిలించి, వారిని 'లక్ష్మీకాంత కవి' అని పిలిచేవారు. అదే వారి ప్రతిభకు నిదర్శనం.



బలిజేపల్లి లక్ష్మీకాంత కవి 23-12-1881న, గుంటూరు జిల్లాలోని బాపట్ల వద్ద ఒక కుగ్రామమైన ఇటికంపాడులో నరసింహశాస్త్రి, ఆదిలక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. కర్నూల్‌లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయిన పిదప సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గుమాస్తాగా పనిచేసారు. ఆయన ప్రవృత్తికి ఆ ఉద్యోగం నచ్చలేదు. అందుచేత తర్వాతి రోజుల్లో గుంటూరులోని హిందూ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా ఉపాధ్యాయులుగా చేరారు. ఆ సమయంలోనే వారు అవధానాలు కూడా చేసారు. చాలామంది సంస్థానాధీశులు, రాజులు వీరిని ఆదరించి, అభిమానించారు. వారిలో ముఖ్యులు సాహితీబంధువైన చల్లపల్లిరాజా గారు. రాజా గారి ప్రోత్సాహంతో, వీరు 1922లో గుంటూరులోనే చంద్రికా ప్రింటింగ్ ప్రెస్‌ను ప్రాంభించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని జైలుకెళ్ళారు. జైలులో ఉన్నప్పుడే,1924లో వీరు 'సత్య హరిశ్చంద్రీయం' నాటకాన్ని రచించారు. ఆయనే ఒక నాటక సమాజాన్ని ప్రత్యేకంగా ప్రారంభించి, 'సత్య హరిశ్చంద్రీయం', 'ఉత్తర రాఘవం' నాటకాలను పెక్కుసార్లు ప్రదర్శించారు. హరిశ్చంద్రలోని పద్యాలన్నీ వారికి కరతలామలకాలు.

నాటి సినీ దర్శకులైన శ్రీ చిత్తజల్లు పుల్లయ్య గారి ప్రోత్సాహంతో వీరు సినీరంగ ప్రవేశంచేసి, అనేక సినిమాలకు రచయితగా మాటలను, పాటలను వ్రాసారు. 1939 లో విడుదలైన 'వరవిక్రయం' అనే సినిమాలో వీరు మొదటిసారి నటించారు. ఆ సినిమాలో లింగరాజు పాత్రను వీరు పోషించిన తీరు పండితుల, పామరుల ప్రశంసలు పొందింది. వీరు వ్రాసిన పద్యాల వల్లనే, నటించిన హరిశ్చంద్ర సినిమా ఘన విజయం సాధించింది అనటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. తర్వాతి రోజుల్లో శ్రీ కే.వి.రెడ్డి, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో సత్యహరిశ్చంద్ర సినిమాను తీసారు. నాటకంలోని పద్యాలన్నిటినీ తీసివేసి, పింగళి గారి చేతనో, సముద్రాల గారి చేతనో సరికొత్త పద్యాలను వ్రాయించారు. ఆ సినిమా అనుకున్నంత ఘన విజయం సాధించకపోవటానికి ముఖ్యకారణం, నాటకంలోని పద్యాలను మార్చటమే అని చాలామంది ప్రగాఢ అభిప్రాయం.

లక్ష్మీకాంతకవి గారు రచించిన కొన్ని గ్రంధాలు – శివానందలహరి శతకం(ఆది శంకరుని శివానందలహరికి పద్య రూపం), స్వరాజ్య సమస్య (కవితాసంపుటి), బ్రహ్మరథం (నవల), మణిమంజూష(నవల), బుద్ధిమతి విలాసం(నాటకం), సత్య హరిశ్చంద్రీయం(నాటకం), ఉత్తర రాఘవం(నాటకం–భవభూతి సంస్కృఎత రచనకు ఆంధ్రీకరణ). వీరు రచన చేసిన సినిమాలు – అనసూయ, జరాసంధ,మళ్ళీ పెళ్లి, వరవిక్ర యం, భూకైలాస్(1940), విశ్వమోహిని, జీవన్ముక్తి, బాలనాగమ్మ, తహసిల్ దార్, బ్రహ్మరథం, రక్షరేఖ మొదలైనవి. వీటిలో మళ్ళీ పెళ్లి, వరవిక్రయం, బాలనాగమ్మ, తహసిల్ దార్, రక్షరేఖలో నటించారు కూడా.





30-06-1953న శ్రీ లక్ష్మీకాంతకవి గారు దక్షిణ వారణాసి అయిన శ్రీ కాళహస్తిలో అకస్మాత్తుగా మరణించి శివైక్యం చెందారు. భౌతికంగా వారు మరణించినప్పటికీ, వారు రచించిన 'సత్య హరిశ్చంద్రీయం' నాటకం ఉన్నంత కాలం వారు చిరంజీవులే! వెం టరాని సిరిసంపదలను ఇక్కడే వదలి, యశ స్సును వెంట తీసుకొని వెళ్ళిన బలిజేపల్లి వారు చిరంజీవులు! సజీవులు!!

లక్ష్మీకాంతకవి గారు రచించిన కొన్ని గ్రంధాలు –
శివానందలహరి శతకం(ఆది శంకరుని శివానందలహరికి పద్య రూపం), స్వరాజ్య సమస్య (కవితాసంపుటి), బ్రహ్మరథం (నవల), మణిమంజూష(నవల), బుద్ధిమతి విలాసం(నాటకం), సత్య హరిశ్చంద్రీయం(నాటకం), ఉత్తర రాఘవం(నాటకం–భవభూతి సంస్కృఎత రచనకు ఆంధ్రీకరణ). వీరు రచన చేసిన సినిమాలు – అనసూయ, జరాసంధ,మళ్ళీ పెళ్లి, వరవిక్రయం, భూకైలాస్(1940), విశ్వమోహిని, జీవన్ముక్తి, బాలనాగమ్మ, తహసిల్ దార్, బ్రహ్మరథం, రక్షరేఖ మొదలైనవి.




తెలుసుకోండి'లా'

వారసత్వ సర్టిఫికెట్ తీసుకోవడం ఎలా?

మా పెద్ద నాయన పెళ్లి చేసుకోలేదు. కాని అతను ప్రభుత్వ ఉద్యోగి, కొన్ని స్థిరాస్తులు సంపాదించాడు. మా నాయన చిన్నవాడు. వీళ్లు మొత్తం ముగ్గురు అన్నదమ్ములు. వారిలో పెద్ద నాయన పెళ్లి చేసుకోలేదు కాబట్టి అతనికి వారసత్వం లేదు. రెండో పెద్ద నాయన కూడా ప్రభుత్వ ఉద్యోగి ఆయనకు నలుగురు పిల్లలు. ఒక ఆడపిల్ల, ముగ్గురు మగ పిల్లలు. అందరికి పెళ్లిళ్లు అయి స్థిరపడ్డారు. మా నాయ నకు ప్రభుత్వ ఉద్యోగం లేక చేతి పనిపై ఆధారపడి కష్టపడి మమ్ములను చదివించాడు. నాయనకు ఇద్దరము కొడుకు లము నేను పెద్దవాడిని నాకు ఎలాంటి ఉద్యోగం లేదు. మా పెద్ద నాయన చనిపోయి దాదాపు సంవత్సరం కావస్తోంది. కాని మాకు మాత్రం ఈ మధ్య కాలంలో తెలిసింది. వెంటనే నును మా నాయనను తీసుకొని మా పెద్ద నాయన చేసే ఆఫీసుకు వెళ్లి విచారిస్తే నిజంగానే చనిపోయినట్లు నిర్ధారణ జరిగింది. వెంటనే పై అధికారులను కలిసి పూర్తి వివరాలు చెప్పి నాకు మా పెద్ద నాయన ఉద్యోగం ఇవ్వగలరని దరఖాస్తు చేశాను. అప్పుడు ఆ అధికారులు మా దరఖాస్తు చదివి మీ పెద్దనాయన మీకు రాసిన పత్రం ఏమైనా వుందా? లేదంటే కోర్టు నుండి వారసత్వ సర్టిఫికెట్ తెస్తే దానిని బట్టి విచారణ జరిపి చర్య తీసుకోగలమని చెప్పారు. కాని ఉద్యోగం ఇస్తామని ఖచ్చితంగా చెప్పడం లేదు. ఇప్పుడు నేను వారసత్వ సర్టిఫికెట్ పొందాలంటే ఏమి చేయాలి. అదేవిధంగా మా పెద్ద నాయన ఉద్యోగంతో పాటు అతని వారసునిగా ఏమి చేయవలెను.

– సాంబశివరావు, తెనాలి



మీ పెద్ద నాయన ఎలా, ఎక్కడ చనిపోయినది చెప్పలేదు, అదేవిధంగా మీ పెద్ద నాయనతో పాటు ఎక్కువ ఎవరు ఉండేవాళ్లు, మిమ్మల్ని దత్తత తీసుకున్నట్లు ఏమైనా ఆధా రాలు ఉన్నాయా చెప్పలేదు. ఒకవేళ దత్తత తీసుకున్నా... మీపై ఏమైనా వీలునామ, ఇతర పత్రాలు రాసి ఇచ్చారా చెప్పలేదు. ఆధారాలు ఏవీ లేకుండా మీకు ఎలాంటి హక్కు సంక్ర మించదు. ఇక వారసత్వ సర్టిఫికెట్ గురించి చెప్పాలంటే కోర్టు ద్వారా మీరు ఆ సర్టిఫికెట్ పొందవచ్చు. అయితే ఖర్చుతో పాటు చాలా కాలం మీరు వేచి చూడాల్సి రావచ్చు. ఎందుకంటే ఈ మధ్య కాలంలో విల్లు లేకుండా చనిపోయిన వారసులకు చనిపోయిన వ్యక్తి ఉద్యోగం కాని, స్థిర ఆస్తులు గాని కోర్టు ఇచ్చిన వారసత్వ సర్టిఫికెట్ ద్వారా హక్కు పొందే అధికారం లేదని సుప్రీ కోర్టు తేల్చింది. అలా కోర్టు ఇచ్చిన వారసత్వ సర్టిఫికెట్ ద్వారా మీ పెద్ద నాయనకు రావలసి బాకి ఏమైనా ఉన్నచో వసూలు చేసుకొనవచ్చును. ఆ సొమ్మును వారసుల అందరికి పంచాల్సిందే. కాని ఆ ధృవపత్రాల వల్ల బంధుత్వం రుజువైనట్లు కాదు అని చిత్తారంజన్ సింగ్ అనే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడి విషయంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. పైగా వారసత్వ సర్టిఫికెట్ గురించి మీ పెద్ద నాయన చనిపోయిన ప్రాంత పరిధి సివిల్ కోర్టులో గాని లేక పెద్ద నాయన స్థిరాస్తుల పరిధి సివిల్ కోర్టులో గాని దావా వేయవద్దు దాని కోర్టు ఫీజు ఆస్తుల మొత్తం విలువపై కట్టవలెను. అదే విధంగా ఒక దినపత్రిక ద్వారా ప్రకటన చేయవలెను. అలా ఖర్చు పెట్టినా పెద్దగా ఫలితం లేదు.

★★★

మా తల్లిదండ్రులకు మేము నలుగురు ఆడపిల్లలం, నలుగురు మగ పిల్లలం, మా నాయనకు ఇద్దరు భార్యలు పెద్ద భార్యకు ఇద్దరు ఆడపిల్లలు. పెద్ద భార్య చనిపోయింది. ఆ తర్వాత భార్యకు ఇద్దరం ఆడపిల్లలం, వీరిలో నేను చిన్నదానిని, నలుగురు మగ పిల్లలు. వాళ్లు అందరు నాకన్న పెద్దవాళ్లు. మా తండ్రి వడ్రంగి పని చేసి కొన్ని భూములు, ఇల్లు సంపాదించాడు. కొంత ఆస్తి మా నాయన తండ్రిది. మా నాయన చనిపోయాడు. మా అమ్మ మాత్రమే ఉన్నది. మా అన్నలు ఆస్తి పంపకాలు చేసుకొంటు న్నారు. మా ముగ్గురు అక్కలు మా వద్ద మా తమ్ముళ్లు మమ్ములను మంచిగానే చూసుకుం టున్నారు. మాకు ఎలాంటి బేధాభిప్రాయం లేదు. కావున నీవు కూడా జోక్యం చేసుకోవద్దు అలా చేస్తే ముందు ముందు మనలను దగ్గరకు రానివ్వరు. కావున వద్దు అని చెబుతున్నారు. కాని నా భర్త మాత్రం ఎందుకు తీసుకోవద్దని ఒత్తిడి చేస్తున్నారు. వీటన్నిని దృష్టిలో పెట్టుకుని ముందు ముందు జరగబోయే పరిణామాలపై న్యాయ సలహా ఇవ్వగలరు.

– సత్య స్వరూప, కొతకోట, మహబూబ్‌నగర్ జిల్లా

మీరు రాసిందంతా బాగానే ఉన్నది. కాని మీది వివాహం ప్రేమ వివాహమా? లేక పెద్దవాళ్లు చేసినదా చెప్పలేదు. అదే విధంగా మీ పెళ్లి తేది చెప్పలేదు. మీ భర్త ఏమి పని చేయస్తున్నారో చెప్పలేదు. ఏదేమైనా మీ నలుగురు అన్నలతోపాటు మీకు ఆస్తిలో సమాన వాటా వస్తుంది. కాని మీతోపాటు మీ ముగ్గరి అక్కలకు కూడా సమానా వాటా హక్కు ఉంటుంది. అప్పుడు మీ నాయన సంపాదించిన ఆస్తిలో మీ అమ్మగారికి ఒక వాట ఇచ్చి మిగతా వాటా ఎనిమిది మందికి సమానమైన వాటా లుగా వచ్చును. దీనికి మీరు మీ దగ్గరలో సివిల్ కోర్టులో పార్టిషన్ దావా వేసినచో తప్పక మీ వాటా 1/9 కింద వచ్చును. కాని మీ ముగ్గురు అక్కలు చెప్పినట్లు మీ అన్నయ్య మిమ్ముల మంచిగా చుసుకొనుచున్నప్పుడు మీరు వారిపై ఒత్తిడి పెట్టి మీ వాటా తీసుకుంటే తిరిగి మీపై ఉన్న ప్రేమ, విరక్తిగా మారుతుంది. అప్పుడు మీ అన్నయ్యలతో మీ అక్కలు కూడా మీతో అంత ప్రేమగా ఉండకపోవచ్చును. ఒకరకంగా చెప్పాలంటే ప్రేమతో ఏమైనా సాధించవచ్చును. కానీ బలవంతంగా కొంత మేరకు సంపాధించిగలం. కాని సంతోషంగా అందరితో కలిసి ఉండలేం అని చెప్పవచ్చు. అలా అని మీ వాటా అడగవద్దని నేను చెప్పలేను. న్యాయపరంగా ఆ హక్కు కూడా మీకు వుంది. అది మీ సొంత నిర్ణయంపై ఆధారపడి ఉంది. కాకపోతే ఒక్క విషయం మీ భర్త మీపై చేస్తున్న ఒత్తిడి గూర్చి మీ అక్కలతో, అన్నలతో చర్చిస్తే పరిష్కారం తప్పక దొరుకుతుంది. అలా కూడా మీకు న్యాయం జరగవచ్చు.

పడక పనికి పనికొచ్చే రోబోలు

వాత్సాయన





శారీరక వాంఛలు తీర్చుకోవాలనుకునేవాళ్లు, శృంగార ప్రియులు ఈ రోబో సెక్స్ సెంటర్లను ఆశ్రయించి తమ లైంగిక కోరికలను తీర్చుకోవచ్చట. ఇందుకోసం చేస్తున్న ఏర్పాట్ల గురించి ఉంటే విస్మయం వ్యక్తం చేయాల్సిందే. ఏటీమ్ సెంటర్ల తరహాలోనే ఈ రోబో సెక్స్ సెంటర్లను అక్కడ ఏర్పాటు చేయబోతున్నారు. ఇందులో అక్కడికి వచ్చే కస్టమర్లకు అనుకూలంగా ఇండియన్, రష్యన్, ఇంకా అనేక దేశాలకు చెందిన మోడల్స్ ను పోలి ఉండే రోబోలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే బాడీ షేప్, కలర్ వంటి విషయాల్లోను కస్టమర్ల అభిరుచి తగినట్టుగా రోబో మోడల్స్ ను తీర్చిదిద్దుతున్నారు. ఇంకేముంది, బ్రోతల్ హౌజ్ కి వెళ్లి లేని రోగాలను కొని తెచ్చుకునే బదులు రోబో సెక్స్ సెంటర్లలో సేఫ్ సెక్స్ పొందండి అంటూ దీన్ని ఏర్పాటు చేయబోయే ఎస్ఎమ్ (సెక్స్ మెషీన్స్) నిర్వాహకులు చెబుతున్నారు. పైగా ఖర్చు కూడా తక్కువేనంటూ కస్టమర్లను ఆకర్షిస్తున్నారు. పూర్తి ఆండ్రాయిడ్ టెక్నాలజీతో పనిచేసే ఈ రోబో సెక్స్ మెషీన్స్ అన్ని రకాల సర్వీసులను అందిస్తాయట. ఏదైమైనా.. పెరుగుతున్న యాంత్రిక జీవనంలో మొత్తానికి మనిషి లైంగిక అవసరాలు కూడా యాంత్రిక పద్దతిలో తీర్చుకొనే రోజులు వచ్చేశాయన్నమాట.

నేటి ఆధునిక ప్రపంచంలో ఇంటి పని, వంట పని, ఆఫీస్ పని... ఇలా అన్ని పనులకూ రోబోలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. మనిషి సృాఎష్టించిన రోబో మానవుడు చేయలేని పనులను కూడా చేస్తుంది. కానీ ఆ ఒక్క పని తప్పా. త్వరలోనే మానవుడిలా పడకగదిలో చేయలేని పనిని కూడా రోబోలు చేయబోతున్నాయ్. అలాంటి రోబోలను తయారు చేయడంలో శాస్త్రవేత్తలు నిమగ్నమయ్యారు.

రజనీకాంత్ రోబో సినిమాలో చిట్టీ అనే హ్యూమనాయిడ్ రోబోకు సంతోషం, కోపం లాంటి ఫీలింగ్స్‌ను ఇవ్వగలిగారు. కానీ ఆ ఒక్కటీ ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మన శాస్త్రవేత్తలు అదే పనిలో పడ్డారు. రోబోలను పడకగదికీ పనికొచ్చేలా తయారు చేయడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే మరో 50 ఏళ్లలో మనిషికి అన్ని విధాలుగా ఉపయోగపడే పూర్తి స్థాయి రోబోలు తయారయినట్టే!.

రోబోటిక్ సెక్స్ పేరుతో తయారు చేస్తున్న ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే.. దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అయిన లైంగిక వేధింపులను నివారించవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. అంతే కాకుండా రోబోలతో శృంగారం వల్ల లైంగిక వ్యాధుల నుంచి రక్షణ ఉంటుందని వారు చెబుతున్నారు. ఇదిలా ఉంటే ఇలాంటి రోబోలతో సెక్స్ వర్కర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని మరికొందరు వాదిస్తున్నారు. ఆరోగ్య పరంగా సురక్షితమైన సుఖాన్ని అందించే ఈ రోబోలు వివిధ సైజుల్లో అందుబాటులోకి రానున్నాయి.

ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే.. అసాంఘింక కార్యకలాపాలను నిర్మూలించవచ్చని, ఆడపిల్లలకు రక్షణ ఉంటుందని, వేధింపులు, అత్యాచారాలు లేకుండా పోతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. అయితే వీటి వల్ల మానవ సంబంధాలు పూర్తిగా మారిపోతాయని హేతువాదులు భావిస్తున్నారు. మనిషి, మరమనిషి కలిస్తే ఏం వింతలు, విశేషాలు జరుగుతాయో తెలుసుకోవాలంటే 2070 వరకూ ఆగాల్సిందే.

మనిషి సృష్టించిన వాటిలో అత్యద్భుతమైనది రోబో. ఆ మధ్య సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన రోబో చిత్రం చూసే ఉంటారు. అందులో రజనీకాంత్ తయారు చేసే చిట్టి రోబోకు మనిషివలే కోపం, సంతోషం వంటి ఫీలింగ్స్‌ను తెప్పిస్తాడు. అయితే చిట్టి రోబో ఐశ్వర్యారాయ్‌ని ప్రేమించి, పెళ్లాడేందుకు సిద్ధమవుతుంది. అందుకోసం మనిషికి ఉండే శృంగార శక్తిని కూడా అందుకుంటుంది. అది సినిమా కథే కావచ్చు. అయితే ఆ కథ నిజం కావడానికి ఎంతో కాలం పట్టదు.

మరో 50 ఏళ్ల కాలంలో మనిషి సెక్స్ కోరికలను తీర్చే రోబోలు అందుబాటులోకి రానున్నాయి. ఈ విషయాన్ని సందర్‌ల్యాండ్ యూనివర్శిటీ అధ్యాపకులు డాక్టర్ హెలెన్ డ్రిస్కోల్ స్పష్టం చేస్తున్నారు. ఇప్పటికే ఇంటి పని, ఆఫీసుల్లో పని కోసం రోబోలను తయారు చేసి వినియోగిస్తున్నారు. భవిష్యత్‌లో శృంగార కోరికలను తీర్చగలిగే రోబోలను తయారుచేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ డ్రిస్కోల్ మాట్లాడుతూ.. అత్యధునిక పరిజ్ఞానంతో రోబో ఫిలియా అనే ఒక రోబోను తయారు చేసినట్టు తెలిపారు. దీన్ని మరింత అభివృద్ధి పరిచి మనిషికి తృప్తినిచ్చే శృంగార శక్తిని ఆ రోబోలో ఉండేలా చేస్తామని అన్నారు. ఇక మనిషి తన సెక్స్ తృప్తిని తీర్చుకునేందుకు రోబో సెక్స్‌లను తమ ఇంట్లో ఉంచుకునే రోజులు త్వరలోనే రాబోతున్నాయని డాక్టర్ డ్రిస్కోల్ తెలిపారు.



అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

బుల్లి తెర నుండి సినిమా వరకూ ప్రయాణిస్తున్న లాస్య



బుల్లితెర మీద యాంకర్లు హాట్ హాట్‌గా కనిపిస్తూ.. వెండితెరపై తమ సత్తాను నిరూపించుకుంటున్నారు. ఈ లిస్టులో అనసూయ, రేష్మి, శ్రీముఖి,

పెద్ద తెర మీద కనిపించే రాజకీయాలు , ఇప్పుడు బుల్లి తెర మీద కూడా వ్యక్తిగత రాజకీయాలు ప్రారంభమయ్యాయి అని చెప్పాలి. బుల్లి తెర మీద నిన్నటి వరకు ఎలాంటి రాజకీయాలు లేకుండా చక్కగా ఎవరి పనులు వారు చేసుకునే వారు. ఇప్పుడు జనం పెరిగితే మజ్జిగ పలచబడినట్లు బుల్లి తెర పరిశ్రమగా మారుతున్న ఈ పరిస్థితిల్లో వ్యక్తగత దూషణలు, రాజకీయాలు ప్రారంభం అయ్యాయి. లాస్య యాంకర్‌గా నుండి చిత్ర సీమ మీద కూడా తన దృష్టిని పెట్టింది. యాంకర్‌గా ఎన్నో పోగ్రామ్స్ చేసిన లాస్య రాజు నివ్వు కేక చిత్రం లో కూడా నటిస్తుంది. చిన్న తనం నుండి యాంకర్‌గా బుల్లి తెర మీద కనబడుతున్న లాస్య ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కోంటుంది.

లాస్య వంటివారున్నారు. అయితే తెరపై సాంప్రదాయ వస్త్రధారణలోనే కనిపించి పావులర్ అయిన యాంకర్ లాస్య. ముఖ్యంగా కో-యాంకర్ రవితో ఆమె కాంబినేషన్ సూపర్ హిట్ కాక తప్పదు. వారిద్దరి జోడీ బుల్లితెర అభిమానులకు కావాల్సినంత వినోదాన్ని అందించింది. అయితే ఇటీవల కాలంలో వారిద్దరి మధ్య విభేదాలు తలెత్తాయని లాస్య ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. ఇక భవిష్యత్తులో అతనితో కలిసి యాంకరింగ్ చేయనని స్పష్టం చేసింది.

బాగా పావులర్ అయిన ఇగో ప్రాబ్లమ్స్ వస్తుంటాయి. ఇదే సమస్యతో యాంకర్ రవికి తనకు మనస్పర్ధలు వచ్చాయని లాస్య చెప్పింది. ముఖ్యంగా రవికి, నాకు మధ్య ఏదో ఉందని వార్తలు తెగ ప్రచారం అయిపోయాయి. ఆ రూమర్లు మా కుటుంబ సభ్యులను చాలా ఇబ్బంది పెట్టాయి. ఆ రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టేందుకే రవితో కలిసి పనిచేయకూడదని నిర్ణయించు కున్నాను. భవిష్యత్తులో అతనితో కలిసి పనిచేయనని లాస్య చెప్పేసింది. తనకు కాబోయే శ్రీవారు మంజునాథ్‌తో ఏడేళ్ల పాటు ప్రేమాయణం సాగుతోంది.. సెటిల్ అయ్యాకే పెళ్లి చేసుకుం దామని.. ఇన్నాళ్లు వేచి వున్నాం.. ఇక ఈ ఏడాది

పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుని.. యాంక రింగ్‌కు బ్రేక్ ఇచ్చానని తెలిపింది. మార్చి నుంచి మళ్లీ కెరీర్ ప్రారంభిస్తానని లాస్య చెప్పుకొచ్చింది. యాంకర్ లాస్య త్వరలో పెళ్లి చేసుకోబోతున్న సంగతి తెలిసినదే. మంజునాథ్ అనే చుట్టాలబ్బాయితో ఇప్పటికే నిశ్చితార్ధం జరిగిపోయింది. అయితే పెళ్లి కాకముందే ఈ జంట ఓ చానల్‌కి ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఇంటర్వ్యూలో లాస్యకు యాంకర్ రవితో గల గొడవలు జరిగాయి. లాస్యకు రవి పర్సనల్ ఫ్రెండ్ కాదని, ప్రొఫెషనల్‌గా క్లోజ్ ఫ్రెండ్ అంటూ క్లారిటీ ఇచ్చింది. రవితో ప్రేమాయణం లేదని.. రవి చాలా సందర్భాల్లో తనకు లైఫ్ ఇచ్చానని మాట్లాడితే కోపం వచ్చిందని.. అలా మా మధ్య విబేధాలొచ్చాయని లాస్య చెప్పుకొచ్చింది. రవితో పెళ్లైపోయిందని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని.. తెలిసీ తెలియకుండా వార్తలు రాయొద్దని లాస్య అంటుంది.

లాస్య ఎంగేజ్‌మెంట్ ఫోటోల పక్కనే రవి ఫోటో రావడం మాకిష్టం లేదని.. ఇప్పటికైనా వదిలేయండ్రా బాబూ అనుకున్నానని లాస్య అంటుంది. తన ఎంగేజ్‌మెంట్‌కు రవి రాలేదు. రవి ఏడ్చినట్లు వస్తున్న వార్తల్లో ఎంత వరకు నిజముందో తెలియదని, ఒకవేళ ఇంట్లో ఏడ్చి వుంటాడేమోనని లాస్య వ్యక్తం చేస్తుంది. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ మంజునాథ్‌తో ఏడేళ్ల క్రితమే పెళ్లైపోయిందని, రాజ్‌తరుణ్‌తో కూడా తనకు వివాహం జరిగిందని వచ్చిన వార్తల్లో ఎలాంటి నిజం లేదని లాస్య చెప్పుకొచ్చింది. ఓ పెళ్ళైన వ్యక్తి తనకు ఎంగేజ్‌మెంట్ అయిన తర్వాత లవ్ ప్రపోజ్ చేయడం తన జీవితంలో మరిచిపోలేని సంఘటన అని లాస్య చెప్పింది. ఈ పెళ్లైన వ్యక్తి రవేనని టాలీవుడ్‌లో జోరుగా చర్చ సాగుతోంది. రవి తన భార్యకు విడాకులు ఇచ్చి లాస్యను పెళ్లి చేసుకుంటానని చెప్పి వుంటాడని వార్తలు వస్తున్నాయి.



యాంకరింగ్‌తో పాటుగా సినిమాలవైపు పయనం

చిత్ర పరిశ్రమలో హీరోయిన్‌గా రాణించాలని, చిత్ర సీమలో తన కంటూ ప్రత్యేక గుర్తింపు ఉండాని కలలు కంటూ చిత్ర పరిశ్రమకు వస్తారు. చిత్ర పరిశ్రమలో ఎంట్రీ లేక ఎమి చేయాలో పాలు పోక చిత్ర సీమ తరువాత బుల్లి తెర మీద అయినా తమ టాలెంట్ చూపించుకోవడానికి పలు ప్రయత్నాల్లో ఒక ప్రయత్నం యాకరింగ్ చేయడం. అలా వచ్చిన యాంకర్స్ చాలా మంది బుల్లి తెర మీద నటిస్తునే, సినిమాల కోసం ప్రయత్నం చేస్తుంటారు. శ్రీముఖి కూడా సినిమాల్లో నటించాలని వచ్చి యాంకర్ గా మారింది. శ్రీముఖి సినిమాల్లోకి ప్రవేశించక మునువు 3 అదుర్స్, సూపర్ సింగర్ 9 అనే కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించి పలువురు అభిమానుల్ని సంపాదించుకుంది .

2012 లో త్రివిక్రం శ్రీనివాస్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా వచ్చిన జులాయి సినిమాలో అల్లు అర్జున్ చెల్లెలు రాజీ పాత్రతో సినిమా రంగంలోకి ప్రవేశించింది. తర్వాత పవన్ సాదినేని దర్శకత్వంలో వచ్చిన ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో కథానాయికగా నటించింది. నేను శైలజ సినిమాలో హీరో రామ్ కు సోదరిగా నటించింది. శేఖర్ కమ్ముల సినిమా లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాలో ఒక చిన్న పాత్రలో నటించింది. ధనలక్ష్మి తలువు తడితే సినిమాలో, నారా రోహిత్‌తోను, సావిత్రి సినిమాల్లో కథానాయికగా నటించింది. తెలుగులోనే కాకుండా తమిళంలో ఎట్టుతిక్కుం మధయానై, కన్నడంలో చంద్రిక అనే సినిమాల్లో నటించింది. నానీ హీరోగా ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో వచ్చిన జెంటిల్ మెన్ సినిమాలో కూడా ఓ పాత్రలో నటించింది. ఇలా బుల్లి తెర మీద యాంకర్‌గా పని చేస్తునే వరసగా అవకాశం వచ్చిన ప్రతి చిత్రంలో నటిస్తుంది. యాంకర్ రవితో కూడా ఇప్పుడు ఎన్నో పోగ్రమ్స్ ఇస్తు వస్తుంది. మధ్య మధ్యలో దుబాయ్ లో జరిగిన సైమా అవార్డ్స్ కార్యక్రమంలో రాణా దగ్గుబాటి, ఆలీ తో కలిసి నిర్వహించింది.

6 ఈటీవీ ప్లస్ లో ప్రసారమవుతున్న పటాస్, మాటీవీలో ప్రసారమవుతున్న భలే చాన్స్‌లే రెండో దశ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నది శ్రీముఖి. తెలుగు వారి ఇంట ప్రతి రోజు దర్శనం చేసుకునే బుల్లి తెర మీద ప్రస్తుతం ఒక వెలుగు వెలుగుతుంది శ్రీముఖి. బుల్లి తెర స్టార్‌గా వెలుగుతున్న శ్రీముఖి సినిమాల్లో కూడా ఒక వెలుగు వెలగాలని కోరుకుందాం.





లేచింది మహిళా లోకం

అతిరథ మహారథులు.. వివిధ రంగాల్లో తమ ముద్ర వేసిన మహారాణులు.. సమాజంలో సవాళ్లను ఎదుర్కొని ధైర్యంగా నిలిచిన నారీమణులు.. ఇలా ఒక్కరా ఇద్దరా.. ఎందరో వనితలు.. వారి స్ఫూర్తిదాయక ప్రసంగాలు.. ఆలోచింప చేసే విశ్లేషణలు.. ఆదర్శనీయ జీవితాలు.. విద్యార్థినుల్లో ఆలోచింప చేశాయి. వారిని ఆకర్షించాయి. పవిత్ర సంగమం ప్రాంతం ఓవైపు కృష్ణమ్మ గలగలలు.. మరోవైపు గోదావరి జలాల పరుగులు సంగమించిన ప్రాంతం.. పచ్చదనం పరుచుకున్న ప్రాంతం.. మొత్తం నారీమణులతో నిండిపోయింది. సభాప్రాంగణం వనితలతో శోభాయమానంగా తయారైంది. మహిళా సాధికారిత లక్ష్యంగా అమరావతి డిక్లరేషన్ ప్రకటించనున్న జాతీయ మహిళా పార్లమెంటరీ సదస్సు ఆడంబరంగా ప్రారంభమైంది. సదస్సుకు హాజరైన విద్యార్థినులు, మహిళల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. దీనికి హాజరై ఎంతో నేర్చుకున్నామన్న భావన వారిలో వ్యక్తమైంది. సదస్సు ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థినుల్లో స్ఫూర్తి రగిలించడం, సాధికారిత సాధించడంతో సదస్సు విజయవంతమైంది. నిర్వాహకుల అంచనాలకు తగ్గట్లు విద్యార్థినులు సదస్సుకు హాజరయ్యారు. ఉత్సాహంగా సదస్సు జరిగింది. అయితే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వీడియో సందేశం లేకపోవడం, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ హాజరు కాకపోవడం విద్యార్థినులను కొంత నిరాశపర్చింది. ప్రారంభ కార్యక్రమంతో పాటు పలు అంశాలపై ప్రముఖులు ప్రసంగించారు. విద్యార్థులతో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించారు. దీని కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. వివిధ అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వారితో చర్చించారు. ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. మహిళా సదస్సు దేశ విదేశీలయుల ప్రతినిధులతో కళకళలాడింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు జాతీయ మహిళా సదస్సు, సోమవారం వరకు అంతర్జాతీయ సంగీత, నృత్య ఉత్సవాలు పవిత్ర సంగమం వద్ద జరుగనున్నాయి. దీనికి దేశ, విదేశాల నుంచి ప్రముఖులు వస్తారని ముందుగానే అంచనా వేశారు. ఆన్‌లైన్ ద్వారా నమోదు ప్రారంభించారు. దాదాపు 20వేల మంది ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేసిదానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తలపెట్టారు. కానీ 10వేల మంది విద్యార్థినులు కళాశాలలవారీగా ఆన్‌లైన్ నమోదు చేసుకున్నారు. వాస్తవానికి విద్యార్థినులు సదస్సుకు రాకపోవడంతో జిల్లా అధికారులు కళాశాలల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసి వారిని రప్పించారు. దాదాపు 12వేల మంది విద్యార్థినులు హాజరయ్యారు. ఇతర ప్రముఖులు దాదాపు 500 మంది హాజరయ్యారు. మహిళా కానిస్టేబుళ్లు, మహిళా వాలంటీర్లు మరో 2వేల మంది ఉన్నారు. అంటే దాదాపు 15వేల మంది మహిళలు సదస్సుకు హాజరయ్యారు.

> ‘ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. అయినా మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థికంగా సాధికారికత సాధించటంలో వెనుకంజలోనే ఉన్నారు. మహిళల శక్తియుక్తులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల్సి అవసరం ఉందని పాలకులు గుర్తిస్తున్నారు. ఏ సందర్భంలోనూ వెరవని ధైర్యం, సవాళ్లు ఎదుర్కోవడంలో ఆమె కార్యశీలత, దక్షతను వినియోగించుకోవాలన్న అభిప్రాయం ఉంది. సామాజికంగా, రాజకీయంగా ఎదిగేందుకు ఉన్న సమస్యలేంటి అన్న విషయంపై సమగ్రంగా చర్చించేందుకు అరుదైన అవకాశం జాతీయ మహిళా పార్లమెంట్ రూపంలో తొలిసారిగా వచ్చింది. నవ్యాంధ్ర రాజధానిలో కీలకఘట్టానికి తెరలేచింది...’

- ★ మహిళామణులు.. స్ఫూర్తిదాయక ప్రసంగాలు
- ★ ఆసక్తిగా పాల్గొన్న విద్యార్థినులు
- ★ హాజరైన 12వేల ప్రతినిధులు

కదిలి వచ్చిన మహిళాలోకం...

కృష్ణా తీరంలో జాతీయ మహిళా పార్లమెంటరీ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. దేశవిదేశాలతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థినులు భారీగా తరలివచ్చారు. ఒక్కో కళాశాలకు ఐదుగురు చొప్పున విద్యార్థులు వచ్చారు. తొలిరోజు 12 వేల మంది వరకూ అతిథులు, ప్రతినిధులు, విద్యార్థినులు తరలివచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. విజయవాడలోని పవిత్ర సంగమం ప్రాంతమంతా అతివల ప్రపంచంగా మారిపోయింది. తొలిరోజు ఉదయం ప్రారంభ కార్యక్రమాలు, మధ్యాహ్నం నుంచి అతిథుల ప్రసంగాలు కొనసాగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు, కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు, బౌద్ధగురువు దలైలామా, బంగ్లాదేశ్ పార్లమెంట్ స్పీకర్ షర్మిన్‌చౌదరి, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ, నోబెల్‌గ్రహీత మహ్మద్ యూనస్, సినీనటి మనీషా కొయిరాలా తదితరులు తమ ప్రసంగాలతో విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ప్రసంగాలు కొనసాగినంతసేపు ప్రధాన వేదిక ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. మహిళా సాధికారిత అం శంలో విద్యార్థినులను భాగస్వాములను చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని సాంకేతిక, ఫార్మసీ, డిగ్రీ కళాశాలలకు నిర్వాహకులు ఆహ్వానం పంపారు. ప్రతి కళాశాల నుంచి చురుగ్గా ఉండే నలుగురిని అధ్యాపకురాలితో సహా వచ్చేందుకు అవకాశం ఇచ్చారు. అలాగే సమావేశాల్లో విద్యార్థి నులు మాట్లాడేందుకు అవకాశం కల్పించారు. ముందుగా వారు ఎంచుకున్న అంశంపై వీడియోలు రికార్డు చేసి అప్‌లోడ్ చేశారు. వీటిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వడపోత కమిటీ ఎంపిక చేసింది. అందుకనుగుణంగా ఎంపికైన విద్యార్థులు చర్చలో మాట్లాడేందుకు వీలు కల్పించారు.

ఆరు అంశాలపై చర్చలు...

జాతీయ మహిళా పార్లమెంట్‌లో చర్చించేందుకు ఆరు అంశాలను గుర్తించారు. సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళ సాధికారిత సాధనలో ఎదురవుతున్న సవాళ్లు, నిర్ణయాధికారంలో మహిళస్థాయి, భవిష్యత్తు ధృక్కోణం, గుర్తింపు సాధనకు కృషి, మహిళ సొంతంగా నాయకురాలుగా ఎదగటం, రాజకీయాల్లో మహిళలు, విశ్వముఖచిత్రం మార్చడం అంశాలు వీటిలో ఉన్నాయి. ప్రతిదాంట్లోనూ ఇద్దరు ఎమ్మెల్యే, ఎంపీ, కార్పొరేట్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులతో 50మంది విద్యార్థినులు కలిసి తమ అనుభవాలు, పరిశోధించిన అంశాలు, అందిపుచ్చుకున్న పరిజ్ఞానం, ఎదురవుతున్న సవాళ్లు, వాటికి పరిష్కారం తదితర విషయాలపై చర్చించారు.

సమానత్వ సాధనే లక్ష్యం... సమానత్వం సాధించినపుడే మహిళా సాధికారిత సాధ్యమవుతుంది. ఇందుకు జాతీయ మహిళా పార్లమెంట్ తటస్ట రాజకీయవేదికగా ఉపయోగపడుతుంది. ఇందులో రాజకీయ, సామాజిక రంగాలు, పరిశ్రమలు, విద్యా, క్రీడలు, కళలు, చలన చిత్ర, న్యాయకోవిదులు, ఔత్సాహిక యువతులు, ఇలా అందరికీ భాగస్వామ్యం కల్పించారు. దీంతో మహిళల్లో శక్తి సామర్థ్యాలు, మేధస్సు ఉపయోగించుకుని సాధికారత సాధనకు ఎదురవుతున్న సమస్యలకు పరిష్కారాలు సూచిస్తారు. సదస్సుకు నరసరావుపేట నుంచి హాజరవుతున్న పలు కళాశాలల విద్యార్థులు తమగళం వినిపించారు.

సాధికార స్వర సంగమం

★ ఘనంగా జాతీయ మహిళా పార్లమెంటరీ సదస్సు

కృష్ణా తీరంలో జాతీయ మహిళా పార్లమెంటరీ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. దేశవిదేశాలతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి విద్యార్థినులు భారీగా తరలివచ్చారు. ఒక్కో కళాశాలకు ఐదుగురు చొప్పున విద్యార్థులు వచ్చారు. తొలిరోజు 12 వేల మంది వరకూ అతిథులు, ప్రతినిధులు, విద్యార్థినులు తరలివచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. విజయవాడలోని పవిత్ర సంగమం ప్రాంతమంతా అతివల ప్రపంచంగా మారిపోయింది. తొలిరోజు ఉదయం ప్రారంభ కార్యక్రమాలు, మధ్యాహ్నం నుంచి అతిథుల ప్రసంగాలు కొనసాగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, శాసనసభాపతి కోడెల శివప్రసాదరావు, కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు, బౌద్ధగురువు దలైలామా, బంగ్లాదేశ్ పార్లమెంట్ స్పీకర్ షర్మిన్‌చౌదరి, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ, నోబెల్‌గ్రహీత మహ్మద్ యూనస్, సినీనటి మనీషా కొయిరాలా తదితరులు తమ ప్రసంగాలతో విద్యార్థులలో స్ఫూర్తిని నింపారు. ప్రసంగాలు కొనసాగినంతసేపు ప్రధాన వేదిక ప్రాంగణమంతా కిక్కిరిసిపో యింది. శుక్రవారం ఉదయం నుంచే ప్రతినిధుల రిజిస్ట్రేషన్ ప్రారంభమయ్యింది. 10వేల మంది ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ప్రతినిధులకు కుంకుమ బొట్టు పెట్టి, పన్నీరు చల్లి ఆహ్వానించడం విశేషం. ఇతర దేశాల ప్రతినిధులకు ఇది ఆసక్తిరేకెత్తించింది. నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ప్రసంగం పలువురిని ఆకట్టుకుంది. వంటింట్లోనూ మగవారి పెత్తనం ఉందంటూ పాత్రలపై వారి పేరు ఉంటుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించడంతో నవ్వులు పూశాయి. చివరలో జైతెలంగాణ, జై ఆంధ్రప్రదేశ్ అంటూ ముగించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీని విద్యార్థులు చుట్టుముట్టారు. వివిధ ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ బుట్టా రేణుక, రంజనా కుమారి, బంగ్లాదేశ్‌కు చెందిన సంఘ సంస్కర్త, జమ్మూకశ్మీర్ స్పీకర్, యాసిడ్ బాధితురాలు లక్ష్మి తదితరుల ప్రసంగాలు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. మధ్యాహ్నం తర్వాత దాదాపు 20 నుంచి 40 మంది ఒక బృందంగా ఏర్పడి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. దీనికి పరిష్కరాలను సూచించారు. మహిళలు విద్య అనే అంశంపై విద్యార్థులతో పాటు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పాల్గొనడం విశేషం. విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. సమాజంలో ఆడపిల్లలకు చదువు చెప్పించడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం అని వారిలో అవగాహన పెంచాలని ఓ విద్యార్థిని సీఎంకు సూచించారు. సాయంత్రం 6.30 గంటలకు పవిత్ర సంగమం వద్ద నిర్వహించిన నిత్యహారతిని ప్రతినిధులు తిలకిం చారు. ప్రాంగణం వద్ద డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసి స్టాళ్లు ఆకట్టుకున్నాయి. అక్కడ ఎంపిక చేసిన ఉత్పత్తునలు విక్రయించారు. లేపాక్షి, హస్త కళల స్టాళ్లకు స్పందన లభించింది. సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆసుపత్రిలో 430 మం దికి చికిత్స అందించారు. ఒక మహిళా కానిస్టేబుల్‌కు గుండెనొప్పిరావడంతో వైద్యులు ప్రాధమిక చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు. మహిళా కానిస్టేబుళ్లకు కొత్త డ్రస్‌కోడ్ ఏర్పాటు చేశారు.

నాపేరు లక్ష్మీనరసింహన్

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

★ టైమ్స్ ఆఫ్ ఇండియా కన్సల్టెంట్ ఎడిటర్ సాగరికా ఘోష్

దేశంలో మహిళలపై అరాచకాలు పూర్తిగా తొలగేలా కృషి చేయాలని టైమ్స్ ఆఫ్ ఇండియా కన్సల్టెంట్ ఎడిటర్ సాగరికా ఘోష్ పిలుపునిచ్చారు. విజయవాడలో జరుగుతున్న జాతీయ పార్లమెంటు సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఎప్పటికప్పుడు కొత్త విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను అనుసరిస్తూ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాలన్నారు.

★ తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్

నా పేరులో మొదట ఆడపిల్లే ఉం ది.. నా పేరు లక్ష్మీ నరసింహన్.. ఆడ పిల్ల పుడితే గర్వంగా భావించండి.. మహిళకు బహురూ పాలు ఉన్నాయి అని ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నరసిం హాన్ తెలిపారు.

–ఇస్కా రాజేష్‌బాబు
సూర్య’ అమరావతి బ్యూరో చీఫ్











వింతలు- విడ్డూరాలు

బొద్దింక ఆహారం లేకుండా నెల రోజుల పాటు, నీళ్లు లేకుండా వారం రోజులపాటు జీవించగలదు.





* ప్రపంచంలో జనాభాపరంగా చూస్తే అత్యధికంగా కోకాకోలా తాగే దేశం ఐస్‌ల్యాండ్. అక్కడి జనాభా సుమారు 3.2 లక్షలే.



క్లౌన్ చేపలు ఆడవి మగవిగా, మగవి ఆడవిగా మారగలవు

Cockroach



బొద్దింక తల లేకుండా వారం రోజులు బతక గలదు!



మనదేశాన్ని చెప్పేటప్పుడు ఏనుగుతో, చైనాను చెప్పేటప్పుడు డ్రాగన్‌తో పోలుస్తాం. అలాగే రష్యన్లు తమ దేశాన్ని ఎలుగుబంటితో పోలుస్తారు.



- బుల్ ఫైటింగ్‌లో ఎద్దు ముందు ఎర్రని బట్టను ఊపుతూ దాన్ని కవ్విస్తారు కదా. చిత్రమేమంటే అది రంగులను చూడలేదు. అదే కాదు పశువులన్నీ అంతే. ఎందుకంటే వాటి కళ్ళలో కోన్స్ లేవు.
- చాలా పక్షులు, చేపలు రంగులను చక్కగా చూస్తాయి. ఆస్ట్రేలియన్ బోవర్ అనే పక్షి తన గూడును నీలంగా ఉండే రకరకాల వస్తువులతో అలంకరిస్తుంది.
- పావురాలు, కోళ్ళు మనలాగే రంగులను చూస్తాయి.
- తేనెటీగలకు ఎరుపు, కాషాయ రంగులు కనిపించవంటే ఆశ్చర్యంగా ఉంటుంది. అతినీల లోహిత రంగులను చూడగలవు. చాలా పువ్వులు ఈ రంగులను వెదజల్లుతాయి కానీ మనం చూడలేం.
- చీమలు ఎరుపు రంగును చూడలేవు.
- దోమలు, కొన్ని కీటకాలు పసుపు రంగును చూడలేవు. అందుకే అవి పసుపు లైట్ల చుట్టూ మూగవు. నీలం, అతినీలలోహిత కిరణాలను చూస్తాయి.
- గుడ్లగూబ రంగులను చూడలేకపోయినా దాని చూపు చాలా నిశితమైనది. పొదలో తిరిగే ఎలుక ఓ ఫుట్‌బాల్ మైదానమంత దూరంలో ఉన్నా అది చూడగలదు. దీని కళ్ళు టెలిస్కోపులా పనిచేస్తాయి.
- ఈగలు, దోమలు లాంటి కీటకాలు కేవలం కొన్ని మిల్లీమీటర్ల దూరాన్నే చూడగలిగినా మనం సూక్ష్మదర్శినితో తప్ప చూడలేని కొన్ని దృశ్యాలను అవి చూడగలవు.



ద్రాక్షలు సుమారు 7 రంగుల్లో పండుతాయి!





పత్రిక చదవడంతో పోలిస్తే కంప్యూటర్‌పై చదవడం 25 శాతం నెమ్మదిగా సాగుతుంది!

కథ



మధురమైన ప్రతీకారం

రూఫ్‌గార్డెన్‌లో ఓ రౌండ్ టేబుల్ ముందు ఆనందదాయకమైన మందు ప్లస్ పలావ్ పార్టీ జరిగిపోతోంది. దానిచుట్టూ కూర్చున్న ప్రబుద్ధులు ఒకే ఆఫీసుకు చెందినవాళ్లుకావడంతో వేసిన జోకు వెయ్యకుండా నవ్వుతూ, తుళ్లుతూ, పేలుతూ మహామజా చేసుకుంటున్నారు. వాళ్లు అడిగినవాటిని తెచ్చి త్వరగా ఇవ్వలేక ఉన్న ఒక్క బేరరూ ఉక్కిరిబిక్కిరవుతూ మధ్యమధ్య విసుక్కుంటున్నాడు. ఆ బేరర్ పడుతున్న అవస్థను గమనించకుండా అదని, ఇదని త్వరగా తెమ్మని సుగ్రీవాజ్ఞలిస్తూనే ఉన్నారు వారు. గత్యంతరం లేక బేరర్ ఒకదాని తర్వాత ఒకటి చేసుకొస్తూనే ఉన్నాడు.


దూరంగా భోజనం చేస్తూ మరో టేబుల్ దగ్గర ఇద్దరే కూర్చున్నారు. ఇదొక ఆలివ్‌వన్ హోటల్, ఊరికి చివరిగా విసిరేసినట్టుగా ఉంటుంది. అక్కడేం జరిగినా పట్టించుకోరెవ్వరూ...భోజనం చేస్తున్నవాళ్లలో ఒక వ్యక్తి మరొకడిని కుతూహలంగా గురువుగారూ! వీళ్లంతా ఎవళ్లండీ? వచ్చినప్పటినుంచి చూస్తున్నాను...అంటూ అడిగాడు. అవతలి వ్యక్తినుండి వెంటనే సమాధానం రాలేదు. కొంపదీసి వీడికిగానీ చెబుదుందేమోనని మళ్లీ అడుగుతుంటే బేరర్ వచ్చి పెరుగు కప్పులు పక్కన పెడుతూ విసుగ్గా చంపేస్తున్నారండీ! ఎప్పుడు పోతారోగానీ...అన్నాడు. ఆ గుంపులో ఒకడు బేరర్‌ను పిలిచి ఏదో తెమ్మని పురమాయించాడు.

బేరర్ నెత్తికొట్టుకుంటూ ఎవళ్ల ముఖం చూశానో...ఖర్మ! ఖర్మ! అంటూ భోజనం చేస్తున్న ఆ ఇద్దరికీ బిల్స్ విడివిడిగా అందించాడు. ప్లేట్స్‌లో పెట్టి, ముందు అడిగిన వ్యక్తే మళ్లీ బేరర్‌నన్నా అడిగి విషయం తెలుసుకోవాలనే ఆసక్తితో..ఏవోయ్! వాళ్లు పార్టీ చేసుకుంటున్నారా! ఇంతకా విశేషమేమిటట? అందులో ఎవరికైనా ప్రమోషనొచ్చిందా...లేక...అంటూ ఆగాడు. అతని ముందు కూర్చుని అన్నం తింటున్న వ్యక్తి నత్తితో ...వ...వ...వ...వచ్చే ఉంటుంది...అన్నాడు. అతి కష్టంమీద...చంపావు పో! నిన్ను అడగ్గానే సమాధానం చెప్పలేకపోయావు...మా నాయనే! అనుకున్నాడు. సార్! వాళ్లలో ఎవరికీ ప్రమోషనూ రాలేదు! గాడిద గుడ్డూ రాలేదు...ఆ బ్లాక్‌ఫ్యాంటాయన భార్య చేసిన పాయాసం పక్కనున్నాయన తిని ఇరవైనాలుగు గంటలు దాకా ఏమీ తేడా చెయ్యకుండా ఉన్నాడట...అంటే దాన్ని అరాయించుకున్నాడన్నమాట..అందుకని అందరికీ బెట్ కాసి తాను ఓడిపోయినందుకు బ్లాక్ ఫ్యాంటాయన పార్టీ ఇప్పుడిస్తున్నాడండీ...అని చెప్పి బేరర్ లోనికి చక్కాపోయాడు. బాగుంది వరస...పెళ్లాం తయారుచేసిన పాయాసం అరాయించుకోవడం అంటే ఆయనగారికి భార్య వంటలమీద అంత భయం అన్నమాట. ఆ ఇల్లాలు పూర్వాశ్రమంలో ఏ మహారాజు గారాల కూతురో అయ్యింటుంది. ఈ జన్మలో ఈ మహానుభావుడికి భార్యగా పుట్టి ఉంటుంది... అని పైకి అనేశాడు.

ఆ..ఆ..ఆ..అవునండి...అన్నాడు ఎదురుగా కూర్చుని ఉన్న వ్యక్తి.

★ ★ ★

ఇంట్లోకి అడుగుపెడుతూనే తూలుతూ...చం..డీ..! ని...ని...ని..న్నే! చండీ... రా...రాణీ! ఎక్కడున్నావ్? అంటూ పిలిచాడు పూనకాల నాంచారయ్యలా పానకాలరావు భార్యను. చండీరాణి భర్తకెదురవుతూ అనుమానంగా మందు వాసనొస్తే ముక్కు మూసుకుంటూ...అదేవిటీ అలాగున్నారు! అబ్బా! ఏవిటాకంపు...రండి లోపలికి..అంటూ వీధితలుపు గడియపెట్టి భర్తను మరో గదిలోకి తీసుకురావాలని భుజం పట్టుకుంది....ఛీ! వ...వ..వదులు...న...న్ను...నువ్వు...ఏవిటి నువ్వు భుజం..మీ్మద సె..సె..చెయ్యేసి నడిపిత్తావా! నో! నో! అయామ్‌గారే నడిచొత్తారు...అంటూ తూలుతూ వెళ్లి నేల మీదపడ్డారు.




ఏవండీ! నాకేదో భయంగా ఉంది... పక్కవాటా వాళ్లను పిలుస్తాను.. ఉండండి...అని వెళ్లబోతుంటే అమె పైట కొంగు అందితే పానకాలరావు ...చండీ! నిన్నేనండీ! ఈ...ఈ మాత్తరందానికి ఆ..ఆ..ళ్లెందుకే! అయినా కొండంత నేనుండగా నీకు బ...బ..బయమేంటి? అంటూ లేచి భార్య భుజం మీద చెయ్యి తానే వేసి ముందుకు నడిచాడు. జాగ్రత్త! కాస్త ముందుకు చూసుకు నడవండి..ఎవరన్నా తేరగా మందిప్పించాడే అనుకోండి...మరీ అంత ఎక్కువగా తాగేస్తే మీ ఆరోగ్యం ఏం కాను..అపైన నా బ్రతుకేమైపోనూ...అంటూ ముక్కు పట్టుకుని ప్రక్కకు చీదేస్తూ బుడిబుడి దీర్ఘాలు తియ్యబోయింది.

ఛీ! ఛీ! ఛీ! మొత్తానికి ఆడదాన్ననిపించుకున్నావు. నేను ఒకడు తేరగా ఇప్పిస్తే మాత్రం అంత తేలిగ్గా లొంగిపోయి తాగేస్తాననుకున్నావా! తప్పు సరిదిద్దుకో! ది..దిద్దుకున్నావా! ఏ దిదిద్దుకున్నావా అని...అడుగుతున్నా!..అన్నాడు. కళ్లు మూతలు పడిపోతున్నా నులుముకుని మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాడు పానకాలరావు.

...ఆ! ఆ! దిద్దుకున్నానండి...మాయదారి తాగుడు...వాగుడు...

ఇ..వ్వా..ళ్ల! ఇవ్వాళ ఏది...ఇంటన్నావా! ఇవ్వాళ ఐయామ్‌గారే అంటే నీ పతిదేవుడు...పూన..కాలరావు..కాదు కాదు పాలకాలరావే! ఏంటయ్యిందబ్బా! నోటంటామాటలు సరిగా రావడంలేదు..అంటూ తనలో తానే గొణుక్కున్నాడు. మందెక్కువయ్యిందిలెండి, సరిగ్గా మంచం ఎక్కి కూర్చోండి..తర్వాత తీరికగా మీరు చేసిన నిర్వాకాన్ని చెప్పుకొద్దురుగానీ...అంది...

అవును...ఎక్కడిదాకా చెప్పాను...అంటూ అడిగాడు చండీరాణిని. అదేనండీ ఎవరన్నా తేరగా ఇప్పిస్తేనే తాగుతానా అని గావును అఘోరించారు..అంది ముఖం చిట్లిస్తూ లోనికి వెళ్లబోతూ...ఆ..ఘోరించానా! అహ్వాహ్వా! అదికాదు..ఇవ్వాళ నువ్వు పొద్దున్న తయారుచేసిన మొక్కజొన్న గింజలతో పాయసం తిని మా ఆఫీసులో పపిచేసే సుబ్బారావు ఇంకా ఏం తేడా చెయ్యకుండా ఉక్కుముక్కలా బ్రతికే ఉన్నాడు. అందుకని నేనే బ్రహ్మాండంగా అందరికి పార్టీ ఇచ్చేస్తా! అంటూ ఆవులిస్తూ చిటిక వేసుకుంటూ చెప్పాడు. నిద్రాదేవత అతడిని తన ఒళ్లోకి లాక్కుపోతోంది. ఆ నేను అంత వంటరాని వాజమ్మననా మీ ఉద్దేశం. అప్పుడప్పుడై ఏవో పుస్తకాలు చదువుతూ కొత్త వంటకాలు ప్రాక్టీసు చేస్తా! ఇంకా టైమ్ దొరికితే ఏ నవల చదువుతూనో కాస్త కారం ఎక్కువగానో, ఉప్పు ఎక్కువగానో, పసుపు ఎక్కువగానో వేసినంతమాతాన మీరూ వాడు..ఆ సుబ్బిగాడు మనింటి దగ్గర తినెళ్లి మీకు చెప్పాడు. దానితో తగుదునమ్మా అని నీకేదో కాకపోతే పందెం అనవి మీరు రెచ్చిపోయి పార్టీ ఆఫర్ చేసుంటారు. నాకు తెలుసు..దానికో ఇలా పార్టీ పేరు చెప్పి మీరు పీకల్దాకా తాగి, వాళ్లందరిచేతా వకత్తాగా తాగించి తగలబడ్డారు. అంతేగా! అంది గొంతుపెంచి అరుస్తూ అపరకాళికాదేవిలా..చండీరాణి...అబ్బా! ఊరుకోవే! నాకు ...ని..ని..నిద్దరొస్తోంది..అన్నాడు జోగుతూ..



ఏవండీ! లేవండీ...అంటూ చండి గర్జించింది..

కళ్లు నులుముకుంటూ భార్యవైపు చూస్తూ భయంగా పానకాలరావు.. ఏవిటే! అలా కాళికమ్మోరిలా చూస్తున్నావు...నన్నుగాని చంపుకు తింటావా! మా అమ్మకు నేకొక్కణ్ణే! అన్నాడు. ఇంట్లోంచి కిరసనాయిల్ డబ్బా వేగంగా తెచ్చిందక్కడికి చండి...ఏవండీ! ఇదిగో ఇదేమిటో తెలుసా?....

ఆ! తె...లు...సు అందులో కిరసనాయిలుంటుంది. కొంపదీసి దాన్ని వంటిమీద వంపుకుని నీ అ ంతట నువ్వే తగలబెట్టుకుంటావా! వద్దే! అమ్మో ఎక్కందాంట్లో అప్పుడే సగం దిగిపోయినట్టుందే! అలా తగలెట్టుకుంటే వరకట్నం చావని నన్ను అరెస్టు చ ఏసి కృష్ణ జన్మస్థానానికి పంపించేస్తారు. నా మాట విను ఆగు...

నేను మీరనుకున్నంత పిరికిదాన్ని కాదులెండి..ఈ డబ్బా మీద వట్టేసి చెప్పండి పార్టీకెంత ఖర్చుపెట్టారు? అని నిలదీసింది భర్తను చండీరాణి.

ఎంతోనా! ఎంతోనా! ఆఫ్టరాల్ ఫైవ్ హండ్రెడ్! ఆవులిస్తూ చెప్పాడు.

అమ్మో! అమ్మో! అంతడబ్బేనా! నానీయండి ఆ సుబ్బిగాడిని మళ్లీ, మనింటికొచ్చినప్పుడు రెండు కాళ్లూ విరగొట్టిపారేస్తాను. ఆ తర్వాత ఏం జరుగుతుందో చూస్తాను..అయినా ఆ దొంగ వెధవతో మీకు స్నేహమేమిటండీ అంటే నా మాట వినిపించుకోరు మీరు...ఆ గాడిదకొడుకు మీ చేత ఏదోరకంగా డబ్బు ఖర్చుపెట్టించాలని ఎప్పుడూ పందాలు వేస్తుంటాడు...అంటూ ఈ సారి బుడిబుడి దీర్ఘాలు తీయసాగింది.

గృహవాతావరణం వేడెక్కిందన్న విషయం గమనించి పానకాల్రావు...ఇప్పుడేం ముంచుకొచ్చిందని..ఆ ఏడుపు...నెత్తిమీదుంటుంది నీళ్లకుండెప్పుడూ...ఆపెయ్! ఆపేయ్!

వాడికి నేను నా ఇంట్రెస్ట్‌తో పార్టీత ఇచ్చాను తప్పా! నాకు తెలియక అడుగుతాను...నీ చేతి వంట తిని కదా మా బామ్మ కాశీ వెళ్లి మళ్లీ తిరిగిరాకుండా పోయింది. నువ్వు పెట్టే గడ్డి తినలేక మా పినతల్లి కొడుకు అన్నగారిల్లని నా ఇంటికి చదువుకోవడానికికొచ్చి దేశాలు పట్టి పారిపోయాడు. అంటూ ఇంకా ఏవో గత స్మృతుల్ని ఏకరువు పెట్టే ప్రయత్నం చెయ్యబోయాడు. ఇంక ఆపుతారా! ఆపడానికేమన్నా తీసుకుంటారా? వాళ్లు తిని ఉండలేక వళ్లు బలిసి వెళ్లిపోయారు. చచ్చిపోలేదుగా! ఇంక నా వల్లకాదు...ఇలా డబ్బు మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేస్తుంటే మీతో కాపురం చెయ్యడం నావల్ల కాదు...ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను. కనీసం అమ్మ అనడానికైనా కడుపున పుట్టిన నలుసైనా లేదు నే ఛస్తే ఏడవడానికి మీరు తప్ప...ఆ మాట పూర్తి అవుతుండగానే ఆమె గొంతు పూడుకుపోయింది. కళ్లు జలపాతాల్లా వర్షించసాగాయి. పెరట్లోకి వేగంగా పరిగెట్టుకెళ్లిపోయింది చండీరాణి.

పదినిమిషాలు గడిచింది. రాత్రి పది గంటలు కావస్తూంది. కీచురాళ్లు సంగీత సమ్మేళనం నిజంగా అన్నంత పనీ చేస్తుందేమోనని పానకాలరావు తూలుతూ వెళ్లి బాత్రూమ్‌లో ముఖం కడుక్కున్నాడు. ముఖం తుడుకుకుంటూ పెరట్లోకి వెళ్లాడు. అప్పుడే నూతిలో ఏదో పడ్డ పెద్ద శబ్దం వినిపించింది. ఎక్కిన నిషాలో మూడువంతులు దిగిపోయినట్లయింది. గాబరాతో పరుగెట్టుకుని నూతి దగ్గరకెళ్లాడు. నూతిలోకి తొంగిచూస్తూ చండీ! చండీ! ఎంత పని చేశావు...అంటూ జుట్టు పీక్కున్నాడు. శవం తేలిన జాడగానీ, బుడబుడమంటున్న శబ్దాలుగానీ వినిపించకపోయేసరికి, పానకాలరావుకి అనుమానం వచ్చింది. పెరటిలైటు వేశాడు...నుయ్యి చాలా లోతైనది. దిగుదామంటే తిరిగి పైకి రావడం కష్టం. ఇప్పుడెలాగురా భగవంతుడా! అనుకుంటూ రానున్న పర్యవసానాలు గురించి ఆలోచిస్తూ నూతికి జారిగిలబడి నూతి పళ్లెంమీద కాళ్లు చాపుకుని దేవదాసులాగా జోగసాగాడు.


కరెంటు పోయింది. దూరంగా వీధిలో కుక్కలు అదేపనిగా అరుస్తున్నాయి. పానకాలరావుకి భయమేసి ఇంట్లో కొచ్చేశబూడు. పావుగంటలో కరెంటు వచ్చింది. వంటగదిలోకెళ్లి మజ్జిగ దాహం తాగాడు. తెల్లవారితే తన పరువేంగాను... ముందుగానే తాను వెళ్లి పోలీసులకు సరెండరైతే బెటర్ అనుకున్నాడు. అనేకరకాలైన ఆలోచనలతో పడక గదిలోకి వచ్చాడు. డబుల్‌కాట్ మంచం మీద చండీరాణి ఎంతో అందంగా స్టైల్‌గా నిద్రపోతూ కనిపించింది. ఇది భ్రమకాదుకదా అని చెయ్యి గిల్లుకున్నాడు బాధ తెలిసింది. దగ్గరకెళ్లి ఆమె వంటిమీద తట్టాడు. ఆమె ప్రక్కకి ఒత్తిగిల్లుతూ...అబ్బా నిద్దరొస్తూంది ముందా బెడ్‌లైట్ తీద్దురూ! అంది.

బెడ్‌లైట్ స్విచ్ ఆఫ్ చేస్తూ చండీరాణి ప్రక్కగా పండుకుంటూ...అమ్మదొంగా! ఎంత తియ్యగా తీర్చుకున్నావు నీ ప్రతీకారం... అంటూ ఆమె మీద చెయ్యి వెయ్యబోయాడు. ఆమె విసురుగా దాన్ని దూరంగా తోసింది. మరో అరగంట అలాగే ఓపికపట్టాడు. పానకాలరావుకి ఇప్పుడు అసలు నిద్దరే నానంటోంది. చండి తనవైపుకు తిరిగి పడుకుంది. భార్యను ముగ్గులోకి దింపాలనే తాపత్రయంతో చక్కిలిగిలి పెట్టాడు. ఆమె ముందు కాస్త రుసరుసలు, బుసబుసలు ప్రదర్శించినా ఇద్దరి మధ్యా చీకటి పిచ్చి ముదరడంతో రాజీకొచ్చేశారు.



–డా. మంతెన సూర్యనారాయణ రాజు

సూర్య బుడత



• పద్యాలు తెలుసుకుందామా

నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు
తళుకుబెళుకు రాళ్ళు తట్టెడేల?
చాటు పద్యములను చాలదా ఒక్కటి
విశ్వదాభిరామ వినుర వేమ

తాత్పర్యం: నిజమైన మంచి నీలము ఒక్కటున్నాదానికి విలువ వుంటుంది కాని బుట్టనిండుగా తళుకు రాళ్ళకు విలువ వుండదు. అలాగే మంచి పద్యం ఒక్కటీ చాలును కదా.

అమాయకత్వం



భద్రపురం గ్రామంలో ఆనందాచారి అనే గురువు, భాస్కరం అనే శిష్యుడు ఉండేవారు. భాస్కరం చాలా అమాయకుడు. ఏ పని చెప్పినా సులువుగా అర్థం చేసుకోలేకపోయేవాడు. అయినా గురువుగారు శిష్యుడు అనాథ కావడంతో తన వద్దనే అట్టిపెట్టుకున్నాడు.


ఆనందాచారి కొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశాడు. తర్వాత ఒక బండి తెచ్చి, బండిలో సామాన్లు పెట్టి శిష్యుడిని పిలిచి 'నాయనా! బండిలో సామాను తీసుకుని మనం కొత్త ఇంటికి వెళదాం! నేను బండి ముందు వెళుతుంటాను. నువ్వు బండి వెనుక నడుస్తూ కింద పడిపోయినవి తీసి బండిలో వేస్తూ ఉండు' అని చెప్పాడు 'అలాగే గురువుగారూ!' అన్నాడు భాస్కరం.

బండి బయల్దేరింది. ఆనందాచారి బండి ముందు వెళుతున్నాడు. భాస్కరం బండి వెనుక నడుస్తున్నాడు. బండి కొత్త ఇంటికి చేరుకుంది. సామాను దింపుదామని ఆనందాచారి వెనక్కు వచ్చి చూస్తే బండిలో సామాను నిండా పేడ ముద్దలు వేసి వున్నాయి. శిష్యుడిని పిలిచి 'ఇదేమిట్రా భాస్కరం! బండిలో సామాను మీద పేడ వేశావు?' అని అడగ్గా భాస్కరం అమాయకంగా 'గురువుగారూ! మీరే కదా కింద పడిపోయినవి తీసి బండ్లో వేయమన్నారు. దారి పొడవునా బండికి కట్టిననెద్దు పేడ కింద పడిపోతున్నదండీ, అందుకే తీసి బండిలో వేశానండీ' అని బదులిచ్చాడు.


శిష్యుడి అమాయకత్వానికి జాలిపడాలో, సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను అంతా కడిగి శుభ్రం చేసే ప్రయత్నంలో పడ్డాడు ఆనందాచారి.

కథలోని నీతి: పెద్దలు చెప్పిన విషయంలో అర్థానిన చక్కగా గ్రహించి పనిచేయాలే తప్ప తెలివి తక్కువ పనులు చేయరాదు.

పిల్లలూ ఈ తల్లీ పిల్లల్ని కలపండి చూద్దాం... ఇక్కడున్న బొమ్మలను జతచేయండి



దారిని చూపండి



ఈ జంతువులన్నీ బయటకు వెళ్ళి జూకి వెళ్ళే దానికి మర్చిపోయాయంట ఈ జంతువులకి జూలోకి ఎలా వెళ్ళాలో దారిని చూపించండి

తేడాలు గుర్తించండి

పిలకాయలు ఈ బొమ్మలో తేడాలని గుర్తిద్దామా!





రంగులు వేయండి

పిల్లలూ ఈ గుర్రానికి దాని పిల్లకు మంచి రంగును చూసి వేయండి



చుక్కలు కలపండి

బుడ్డి బుడ్డి పిల్లలూ మీకు ఎ,బి,సి,డిలు తెలుసా అయితే కలపండి చూద్దాం



ఒక తెలివి తక్కువ స్త్రీ ఒక తెలివైన పురుషుణ్ని అదుపులో పెట్టవచ్చు. కాని అతి తెలివైన స్త్రీని అదుపులో పెట్టడానికి పురుషుడు మూర్ఖుడై వుండాలి. -రుడ్యార్డ్ కిప్లింగ్

క్రైం స్టోరీ

పథకం ప్ర(తీ)కారం

మావో, పోలీసుల మధ్య ఎన్‌'కౌంటర్'

ఇటు పోలీసులు, అటు మావోయిస్టులు పథకం ప్రకారం తమ ప్రతీకారాలు తీర్చుకుంటున్నారు. పోలీసులు కోవర్టు వ్యవస్థను బలోపేతం చేసుకుని అదను చూసి మావోలను వెంటాడుతున్నారు. అదేవిధంగా మావోయిస్టులు సైతం తమ దైన శైలిలో పోలీసులపై విరుచుకుపడుతూ ఉనికి చటుకుంటున్నారు. గత ఐదు నెలల్లో 53మంది మావోయిస్టులు, 18మంది పోలీసులు ఎన్‌కౌంటర్లలో మృత్యువాత పడ్డారు. ఇటీవల కాలంలో ఆంధ్రా-ఒరిస్సా బార్డర్‌లో 31మంది కీలక మావో నేతలను ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులు మృత్యువాత పడిన విషయం విదితమే. దీంతో ప్రతీకారేచ్చతో రగిలిపోయిన మావోలు అదను చూసి మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో మందుపాతర పేల్చారు. ఈ దుర్ఘటనలో 15 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు గాయపడ్డారు. గడ్చిరోలి జిల్లా దనోరా తాలూక పస్తోల దగ్గర దట్టమైన అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మావోల బలం పుంజుకుందన్న దశలో పోలీసులు సైతం గడచిన నాలుగు నెల కాలంలో 54మంది మావోలను పోలీసులు ఎన్‌కౌంటర్‌లో అంతమొందించారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12మంది మృత్యువాత పడటం కోలుకోలేని దెబ్బేనని హక్కుల సంఘాలు వాపోతున్నాయి. పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ కసరత్తు చేస్తున్న క్రమంలో వారిపై తూటా పోటు వెంటాడుతోంది. మావోయిస్టు పార్టీ పటిష్టం చేసి కేంద్ర,రాష్ట్రాలకు షాక్ ఇచ్చేలా ఉద్యమం ఊపందుకునేలా పార్టీ అధినేతలు వ్యూహాలు రచిస్తున్న క్రమంలో వరుస ఎన్‌కౌంటర్‌లు పార్టీని తీవ్రంగా దెబ్బ తీసినట్లైందని చెప్పవచ్చు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో రిక్రూట్‌మెంట్‌లు నిర్వహిస్తున్నట్లు పోలీసులు ఉప్పందింది. ఇందుకు గాను మావోయిస్టు పార్టీ అనుబంధ సంస్థల ద్వారా పార్టీ బలోపేతానికి యత్నిస్తున్నట్లు పోలీసు బలగాలు పసిగట్టాయి. కొంతకాలం తెలుగు రాష్ట్రాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర కమిటి ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇటీవల కాలంలో 12మంది జవాన్లను వివిధ ప్రాంతాల్లో మావోయిస్టులు మట్టుబెట్టిన విషయం తెలిసిందే. అలాగే రూ.5కోట్ల విలువై వాహనాలను సైతం ధ్వంసం చేసిన విషయం విధితమే. అలాగే మావోయిస్టు పార్టీ ఎదురు కాల్పుల్లో దాదాపు 20మంది వరకు పోలీసులు తీవ్రంగా గాయాలపాలయ్యారు. ఈ నేపథ్యంలో తాజాగా గత మంగళవారం నాడు ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్ జిల్లాలోని అకాబీడా అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు అక్కడికక్కడే మరణించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు కూంబింగ్ చేస్తుండగా వారికి మావోయిస్టులు ఎదురు పడినట్లు పోలీసు వర్గాలు తెలిపారు. అయితే, అకాబీడా ప్రాంతంలో మావోయిస్టుల సమావేశం జరుగుతున్న విష యం తెలిసి పక్కా సమాచారంతోనే పోలీసులు దాడి చేసినట్లు తెలుస్తోంది. సమావేశంలో 50 మంది వరకు మావోయిస్టులు పాల్గొన్నారన్నది సమాచారం. ఈ నేపథ్యంలో ఎదురు కాల్పుల్లో బీఎస్ఎఫ్ జవాన్ను మృతి చెందాడు. ఇటీవల కాలంలో ఛత్తీస్‌గడ్‌లో హల్‌చల్ చేసిన మావోయిస్టులు కొంతకాలం అక్కడ ఉండకుండా ఇతర ప్రాంతాలలో తలదాచుకునే యత్నాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో రహస్యంగా సమావేశం ఏర్పాట్లు చేసుకున్న సమయంలో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పౌరహక్కుల సంఘాలు పేర్కొంటున్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మావోయిస్టు పార్టీ బలంగా ఉన్న విషయం తెలియందికాదు. పార్టీని పోలీసులు వెంటాడుతున్న క్రమంలో తలదాచుకోవడం, మరోరకంగా సరిహద్దు ప్రాంతాల్లో సైతం పార్టీని బలోపేతం చేయడం రెండు ఒకేసారి జరుగుతాయని కేంద్ర కమిటి భావిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా ఇదివరలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ బలహీ న పడిన కారణాలను తిరిగి పునరావృత్తం కాకుండా చూసుకునేదిశగా కేంద్ర పార్టీ నేతలు సమాలోచనలు కొంతకాలంగా సాగుతున్నాయి. చత్తీస్‌గడ్, ఒడిషా, మహరాష్ట్ర, కోల్‌కత తదితర ప్రాంతాలకు వెళ్ళి అక్కడ ఉద్యమాన్ని బలోపేతం చేశారు. ఈ నేపథ్యంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31మంది మృత్యువాత పడటం పార్టీని కోలుకోలేని స్థితికి తెచ్చింది. కొంతకాలం తరువాత మావోయిస్టులు పోలీసులపై విరుచుకుపడి 8మంది పోలీసు బలగాలను మట్టుబెట్టారు.



ఈ నేపథ్యంలో మావోయిస్టులు భారీగా ఆయుధ సంపత్తిని పెంచుకునే యోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆయుధాలను సమకూర్చుకునేందుకు పార్టీ పెద్దలు ప్రణాళికలు రూపొందిస్తున్న క్రమంలో మరో ఎన్‌కౌంటర్‌లో 12మంది మావోలు మృత్యువాత పడ్డారు. మావోయిస్టులకు, పోలీసులకు ఎదురు కాల్పులు ఎప్పుడు జరిగినా పోలీసులదే పైచేయి కావడం తరచూ జరుగుతున్న విషయమే. పార్టీలో చురుకైన యువకులను గ్రేహౌండ్స్ దళాలకు ధీటుగా కఠోర శిక్షణ ఇచ్చేందుకు పార్టీ కసరత్తులు చేస్తోంది. ఇటు అత్యాధునిక ఆయుధాలు, అటు ప్రత్యేక శిక్షణ పొందిన దళాల ఏర్పాటుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మావోయిస్టులు బలపడేందుకు యత్నాలు సాగిస్తున్న సమయంలో తాజా ఎన్‌కౌంటర్‌తో పార్టీ ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోంది. రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టు ఉద్యమం తిరిగి పుంజుకునేదిశగా వేస్తున్న అడుగులకు పోలీసు తూటాలు అడ్డుకట్ట వేస్తున్నాయన్నది అక్షర సత్యం. ప్రతీకారాలతో రగిలిపో తున్న మావోలను జనజీవన స్రవంతిలోకి తేవడంలో పోలీసు శాఖ విఫలమౌతోందని తెలియకనే తెలుస్తోంది. మావోలు సైతం తమ సిద్ధాంతాలను పక్కన పెట్టి పోలీసులపైనే తూపాకులు ఎక్కుపెడుతున్నారన్న ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. అటు పోలీసులకు, ఇటు మావోలకు మధ్య సాగుతున్న ఎన్‌'కౌంటర్లు' పథకం ప్రకారం సాగుతున్నాయని చెప్పకతప్పదు.



చెన్నూరి నాగశ్రీధరశర్మ,
సీనియర్ జర్నలిస్టు

తూర్పు-పడమర

దేవతల ప్రతిష్టకు శుభ శకునాలు

ఉత్తరాయణంలో మాఘ పంచకంలో, శుక్ల పక్షంలో, చవితి (విఘ్నేశ్వరునికి పనికి వస్తుంది), షష్ఠి (సుబ్రహ్మణ్య స్వామికి, నాగ ప్రతిష్టకు పని చేస్తుంది), నవమి (దుర్గకు పని చేస్తుంది), చతుర్దశి (శివునకు పనికి వస్తుంది) తిథులు కాకుండా ఇతర తిథుల్లో, కృష్ణ పక్షంలో దశమి వరకు నిషిద్ధ తిథుల్లో కూడా ఆ తిథులకు అధిపతులైన దేవతలు ప్రతిష్ట చేయవచ్చు.



మంగళవారం కాకుండా ఇతర వారాల్లో అశ్వినీ, రోహిణీ, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, జ్యేష్ట, శ్రవణం, మూల, ధనిష్ట, శతభిషం, రేవతి నక్షత్రాల్లోను ప్రతిష్ట చేయాలి. ఆ నక్షత్ర దేవతల ప్రతిష్టకు నిషిద్ధ నక్షత్రాలు కూడా పనిచేస్తాయి.

ఉదా: ఆర్ధ్రలో శివ ప్రతిష్ట మంచిదే. కాని శుభ గ్రహ హోరాలో చేయాలి. భద్రకరణం మంచిది కాదు. శ్వేత, సావిత్ర, వైరాజ, రౌహిణ, మహేంద్ర, గాంధర్వ ముహూర్తాలు మంచివి. స్థిర లగ్నంలో లేదా స్థిర నవాంశంలో శుభశకునాలను గమనించి, యజమానికి చంద్రబలం, సూర్యబలం, తారా బలం అనుకూలంగా ఉన్న సమయంలో దేవ ప్రతిష్ట చేయాలి.

శుభ గ్రహ లగ్నాల్లో శుభ గ్రహాలు శుభస్థానాల్లో ఉండగా, శుభ గ్రహాలు క్రూర గ్రహాలతో కలిసిలేప్పుడు ప్రతిష్ట చేయాలి.

భుక్తికాములు ఉత్తరాయణంలోను, ముముక్షువులు దక్షిణాయనంలోనూ దేవతా ప్రతిష్ట చేయవచ్చు. మలమాసం మాత్రం పనికి రాదు.

బుధుడు, బృహస్పతి, శుక్రుడు శుభ ప్రద గ్రహాలు. వీరిచే చూడబడిన లగ్నంగాని, నక్షత్రంగాని ప్రశస్తాలు. దేవతా ప్రతిష్టకు ముందు మంత్ర దీక్ష చేయాలి.

మంత్రారంభ దీక్షా కాలం

మేషంలో సూర్యుడు ఉండగా, మంత్రారంభం చేస్తే, ధనధాన్యాలు, కర్కాటకంలో సర్వసిద్ధి, కన్యలో లక్ష్మీప్రదం, తులలో సర్వసిద్ధి, వృశ్చికంలో సర్వ లాభాలు, మకరంలో పుత్రప్రాప్తి, కుంభంలో ధన సమృద్ధి కలుగుతాయి.

పక్ష ఫలాలు

శుక్ల పక్షంలో దీక్షశుభ ప్రదమైనది. కృష్ణ పక్షంలో పంచమి వరకు మంచిది. సంపద కోరే వారు శుక్ల పక్షంలోను, ముక్తి కోరేవారు కృష్ణ పక్షంలోను దీక్షారంభం చేయవచ్చు.

చాంద్ర మాస ఫలాలు

వైశాఖం సిద్ధి ప్రదం. శ్రావణంలో అభివృద్ధి, ఆశ్వయుజంలో సర్వసిద్ధి, కార్తీకంలో జ్ఞానవృద్ధి, మార్గశిరంలో శుభ ప్రదం, మాఘం స్వర్ణ ఫలప్రదం, ఫాల్గుణంలో సర్వసిద్ధి కలుగుతాయి. తక్కిన మాసాలు పనికిరావు.

వారా ఫలాలు

ఆదివారం ధనం, సోమవారం శాంతి, బుధవారం సౌందర్యం, గురువారం జ్ఞానం, శుక్రవారం సౌభాగ్యం కలుగుతాయి. తక్కిన వారాలు దీక్షకు పనికి రావు. శుభప్రదాలు కావు.

తిథి ఫలాలు

విదియ జ్ఞానం, తదియ పరిశుద్ధి, పంచమి బుద్ధివృద్ధి, సప్తమి సౌఖ్యం, దశమి రాజసౌఖ్యం, ఏకాదశి పరిశుద్ధి, ద్వాదశి, పూర్ణిమ సర్వసిద్ధి కలుగుతాయి.

నక్షత్ర ఫలాలు

అశ్విని సుఖం, రోహిణి పాండిత్యం, పునర్వసు ధనాఢ్యత, పుష్యమి శత్రునాశనం, మఘ దు:ఖహాని, పుబ్బ అందం, ఉత్తర జ్ఞానం, హస్త బలం, చిత్త జ్ఞానసిద్ధి, స్వాతి శత్రునాశనం, అనూరాధ బుద్ధి వృద్ధి, స్వాతి కీర్తి, మూల సర్వసమృద్ధి, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ సర్వసంపదలు, శతభిషం వృద్ధి, పూర్వాభాద్ర సుఖం, ఉత్తరాభాద్ర సౌఖ్యం, రేవతి కీర్తి కలుగజేస్తాయి.

యోగాలు

ప్రీతి, ఆయుష్మాన్, సౌభాగ్యం, శోభనం, శుభం, సుకర్మ, ధృతి, వృద్ధి, ధ్రువం, సిద్ధి, హర్షణం, వరీయాన్, శివం, సిద్ధం, బ్రహ్మ, ఐంద్రం శుభ యోగాలు.

కరణాలు

బవ మొదలు వణిక్ వరకు కరణాలు మంచివి.

గ్రహ బలాలు

3,6,11ల్లో పాపులు, కేంద్ర త్రికోణాల్లో పాపులు మంచివారు. 8లో అన్ని గ్రహాలు సర్వనాశక ములేనని చెప్పవచ్చు.

-సుసర్ల బాబురావు
ఎం.ఏ (ఆస్ట్రాలజీ)

జాతకం

కన్యారాశి లక్షణాలు

కన్యారాశికి చెందినవారు మంచి స్వభావం కలిగి, ఆ స్వభావం చేత అధికారులను ఆకట్టుకుంటూవుంటా రు. వీరికి మలకోశానికి సంబంధించిన అనారోగ్యం మల బద్ధకం ఉంటుంది. నరాలు దుర్భలంగా వుంటాయి. వీరి కి శుక్రుడు అధికంగా మేలు చేస్తాడు. బుధుడు కూడా అనుకూల ఫలితాలను ఇస్తాడు. వీరికి మేనమామ వలన మేలు చేకూరుతుంది. జ్యోతిష్య, గణిత, కావ్య, నర్తన, వైద్య, శిల్ప విషయాల పట్ల ఆసక్తి కలిగివుంటారు. జ్ఞాపక శక్తి అధికంగా ఉంటుంది. రచనా నైపుణ్యం, పాండిత్యం కలిగివుంటారు. గ్రంథ ప్రమరణ సామర్థ్యం కలిగివుంటారు. వీరికి బహుభాషా జ్ఞానానికి అవకాశమున్నది. వ్రాతయందు, చర్చ లయందు నేర్పు కలిగివుంటారు. విషయాన్ని సంవత్సరాల ప్రాంతంలో స్థిరపడతారు. వార్ధ క్యంలో సుఖ జీవనం ఉంటుంది. స్త్రీ మూలక ధనప్రాప్తి ఉంటుంది. కలతలు కూడా ఉంటా యి.

జన్మప్రదేశాన్ని విడిచి దూరప్రదేశంలో స్థిరపడ తారు. వీరిని బంధువులు, ఇరుగుపొరుగు వారికంటే ఇతరులు, స్నేహితులు అభిమాని స్తారు. కుక్కలు, పశువులు మొదల గువానికి సంబంధించిన ప్రమాధాలుంటాయి. వీరి ప్రథ మ సంతతికి 5 సం॥ల లోపు తీవ్ర అనారోగ్యం కలుగు ను. లేదా గండము దాటును. తరచూ ప్రయాణాలు చేస్తారు.

వీరి మనస్సు మిక్కిలి చురుకుగా పనిచేస్తుంది. ఏ అం శంలో బుద్ధి పెట్టినా... ఒక విశిష్టత గోచ రిస్తుంది. కాని చాలాభాగం శక్తి సుఖజీవనం కొరకు ఖర్చవుతుంది. వీరు మనస్సుకు నచ్చిన పనులు మాత్రమే చేస్తారు. ప్రారంభించిన పనులు వెంటనే పూర్తియైనచో ఇబ్బందిలే

సంయుక్తికంగా నిరూపిస్తారు. ఇతరులు తమను గౌరవించుట పట్ల ఆసక్తి ఉనప్పటికీ... గౌరవిచకున్నా కూడా పరిగణించరు. మంచి వాక్చాతుర్యం కలిగివుంటారు.

వీరు ఒకదానికొకటి సంబంధం లేని పలు కార్యాలు సాగిస్తారు. అప్పులు చేయడంలో నేర్పు కలిగివుంటారు. అప్పు చేసి ఇల్లు కట్టి అందులో సుఖపడుచూ మెల్లగా అప్పులు తీర్చగలరు. జీవితంలో మార్పులు అధికంగా ఉంటాయి. అజీర్ణం, కడుపునొప్పి, చర్మవ్యా. దులు మొదలగు వానికి అవకాశము కలదు.

వీరికి లలిత కళల పట్ల అభిమానం ఎక్కువ. శాస్త్ర విజ్ఞానం విషయంలో నైపుణ్యం, సారస్వత విషయాల పట్ల సందేహ బుద్ధి అధికంగా ఉం టాయి. ఉదార స్వభావంతో ఇతరులకు ఉపకరి స్తారు. విశిష్టమైన ఘనకార్యాలను సాధించ గలిగే సత్తా కలిగివుంటారు. నడకలో వేగం కలిగి వుంటారు. వీరు ఉన్న వయస్సుకంటే తక్కువగా కనిపిస్తారు. వీరు నమ్మిన పనిచేసే ప్పుడు ఇతరుల కష్టనష్టాలను గుర్తించరు. సుఖ జీవనం పట్ల ఆసక్తి ఉన్నా... ఆదర్శం కొరకు పాటుపడతారు. చాలామంది స్నేహితుల ను కలిగివుంటారు. ఎట్టి దుస్సాధ్యమైన కార్యాన్నైనా నేర్పుతో సాధిస్తారు.

మోసమన్న వీరికి గిట్టదు. మిత్రుల పట్ల ప్రేమ ఎక్కువ. ఇతరుల పట్ల జాలి కూడా ఎక్కువే. వీరికి కోపం గాని, ప్రేమ గాని ఎక్కువ స్థాయిలో ఉంటాయి... కానీ, ఎక్కువ కాలం ఉండవు. సహజ నియ మాలను అను సరించి ప్రవ ర్తిస్తారు. విన యం అధి కంగా ఉం టుంది. చొర వ అధికమే గాని, ప్రారం భంలో బిడియం ఉం టుంది. ఇష్టమున్న విషయాలను కూడా ఇష్టం లే న ట్లు వాదిస్తారు. నటనా నైపు ణ్యం, అనుకరణం, హాస్య కౌశలం అధి కంగా ఉంటాయి. వీరికి ఉన్న సామర్థ్య ముకంటే అధికమైన గుర్తింపు పొంద గలరు. చిన్నతనమున ఆరోగ్య లోపానికి అవకాశమున్నది. వీరికి పిత్రార్జితం ఉండదు. లేదా అతి స్వల్పంగా ఉంటుంది. శ్రమపడి ఆర్జించి 40



దుగాని, వాయిదా పడినచో అవి పూర్తవడం కష్టం. కాల నియయం పాటించుట వీరికి కష్ట మవుతుంది. ఇతరులు ఒకరోజులో చేసే పనిని వీరు ఒక గంటలో చేయగల నేర్పు కలిగివుంటా రు. పని ప్రారంభమైనచో ఆగకుండా కొనసాగి స్తారు. ఏ పనినైనా చేసేటపుడు, చేయకుండడా నికి గల కారణాలను వశిదీకరిస్తారు.

ఆహారం, గృహం, వస్తువులు మొదలగువానిని సక్ర మంగా సమకూర్చుకోవడం వీరి సమ యంలో ఎక్కువ భాగం వినియుక్తమగును. చురుకుదనం ఉన్నప్పటికీ వస్తువులను సర్దు బాటు చేసుకోవడం తెలియదు. అన్నీ యథా విధిగా, లోపం లేకుండా చేయాలనిపిస్తుంది. అనావశ్యక విషయాలపట్ల కూడా అధిక శ్రమ పడతారు. గణితం, పలుభాషలు, పలు విషయములందు ఆసక్తి కలిగివుంటారు. బుద్ధి సూక్ష్మంగా పనిచేయును. ధర్మం, చట్టం పట్ల గౌరవం, భయం ఎక్కువ. తమ కష్టాలను ఆత్మీయులకు వ్యక్తీకరించుట వలన వీరికి సంతృప్తి కలుగును. దీనుల పట్ల స్నేహభావం కలిగి ప్రవర్తిస్తారు. ఏ విషయంలోనైనా ప్రవేశించనంతవరకు అధైర్యముం టుంది కానీ, ప్రవేశించిన తరువాత మిక్కిలి ధైర్యం ప్రదర్శిస్తారు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....

పుట్టిన తేదీ : ....

పుట్టిన సమయం : ....

పుట్టిన ఊరు (మండలం) : ....

ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

12-2-2017 నుండి 18-2-2017 రాశిఫలం



మేషం: Aries(అశ్విని, భరణి, కృత్తిక – 1) పారంభంలో తండ్రి తరపు వారితో చిక్కులు . ధనం నిలువ తగ్గిపోవుట. పెద్దవారి యొక్క కోపానికి గురవుతారు. వృత్తిలో అభివృద్ధి ఉంటుంది. గౌరవం పెరుగు తుంది. కోర్టు వ్యవహారాలు, ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. అభివృద్ధికి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. మీ కింద పనిచేయువారి నుండి సహాయ సహకారాలు పెరుగుతాయి. వృత్తిరీత్యా ప్రయాణాలు చేయాల్సివస్తుంది. ప్రభుత్వ ఉద్యోగలకు స్థానచలనం కలుగవచ్చు.



వృషభం: Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2):: వారంప్రథమార్ధంలో మత, సేవా కార్యక్రమాలకు, వైద్యసలహాలు, చికిత్సకు ఖర్చు ఉంటుంది. పరిశోధనలు, అధ్యయనాలకు అను కూలం. వృత్తి వ్యాపారాలలో లాభం. నూతన ఉద్యోగావకాశాలు, రుణ యత్నాలు ఫలిస్తాయి. విలు వైన వస్తువుల కొనుగోలు, రావలసిన మొత్తాల అందుబాటు. ఒక ఆహ్వానం, శుభ వర్తమానం . ఇంటర్వ్యూలో విఫలం, కోర్టు వివాదాలలో అపజయం.



మిథునం: Gemini (మృగశిర –3,4 ,3,4, వారారంభంలో రాజ కీయాలలో రాణింపు, ఉద్యోగ వృత్తి వ్యాపారాలలో ఊహించని శుభ పరిణామం. మత ధార్మిక సంస్థలలో కీలక బాధ్యతలు. యోగ ధ్యాన సాధనలతో ఆరోగ్యం మెరుగుదల. టీవీ, సినియా కార్య క్రమాలతో ఆసక్తి. బంధుమిత్రుల సమాగమం. వివాహయత్నాలు, కాంట్రా క్టులు, ప్రకటనలకు అనుకూలం. వ్యాపార పెట్టు బడులకు రుణ సేకరణ.



కర్కాటకం: Cancer(పునర్వసు –4 వారారంభంలో దూరపు వ్యక్తులు, సంస్థలతో పరిచ యాలు, దూర ప్రాంత సమావేశాలకు హాజరు. కళా సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, పందేలు వంటి పోటీలలో ఆసక్తి. పిల్లల ప్రతిభా పాటవాలకు గుర్తింపు. అభిమానులు, అనుచరుల పెరుగు దల. విశ్రాంతి లేకపోవడంతో అలసట. సహోద్యోగులు, సహకార్మికులతో విభేదాలు. సోదరీసోదరులలో, బంధువు లలో ఒకరికి అనారోగ్యం. ఇంటర్వ్యూలలో నిరాశ.



సింహం: Leo (ముఖ, పుబ్బ, ఉత్తర –1):వారారంభంలో ఏజెన్సీ కమీషన్ వ్యాపారాలు, షేర్లు డిపా జిట్లలో లాభాలు. రావలసిన రుణాల వసూలు. స్వయం ఉపాధి లేక ఉద్యోగావకాశం. స్థిర చరాస్తి వ్యవ హారాలలో లాభం. వారసత్వంగా ఆస్తుల సంక్రమణ. ప్రేమలో విజయం, కళలు క్రీడల్లో రాణింపు. పిల్లలు ప్రియతములలో శుభ పరిణామాలు. వారం మధ్యలో వినోద విహారాలకు అధిక వ్యయం. స్పెక్యులే షన్లలో నష్టం.



కన్య: Virgo (ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2):వారారంభంలో ప్రియతములతో వినోద, విహార యాత్రా కాలక్షేపాలు. దూరపు వ్యక్తులతో పరిచయాలు. శుభ వర్తమానం, పరీక్షల్లో ఉత్తీర్ణత, ఉన్నత విద్యాభ్యాసం. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత, ఆలయాల సందర్శన. నిర్మాణ పనులు, కళా సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి. ఇతర క్రీడల్లో రాణింపు. వారం మధ్యలో స్థాన చలనం. వృత్తి విరోధులతో ఇబ్బంది. వ్యక్తిగత విషయాలకు, వృత్తి బాధ్యతలకు ఘర్షణ.



తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3) వారారంభంలో కృషి రంగంలో ప్రోత్సాహం, స్వయం ఉపాధి పథకాలకు నిధుల మంజూరు. రావలసిన మొత్తాల అందుబాటు. కంపెనీ వాటాల కొను గోలు. స్థిర చరాస్తి వ్యవహారంలో లాభం, వైద్య ఆరోగ్య అవసరాలకు ఖర్చు. ఇంటి పనుల పట్ల ఆసక్తి, ఇంట్లోజరిగే శుభకార్యం కోసం ఏర్పాట్లు. ప్రయాణాల వల్ల అలసట, అనారోగ్యం.




వృశ్చికం: Scorpio (విశాఖ –4 అనూరాధ, జ్యేష్ఠ)అనూరాధ, జ్యేష్ఠ) వారారంభంలో కొత్త పరిచ యాలు, ప్రేమ వివాహాలు కుటుంబానికి సంబంధించి శుభ పరిణామాలు, వారితో వినోదాలు కాలక్షేపాలు. కళా సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి, క్రీడల్లో రాణింపు. బంధుమిత్రుల సమాగమం, సంతానాభి వృద్ధి. వ్యాపార ఒప్పందాలకు అనుకూలత, నూతన ఉద్యోగావకాశాలు. అనవసర వ్యయం, పిల్లలతో ఇబ్బంది, రుణదాతల ఒత్తిడి.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): :వారారంభంలో ఇంటి పనులపట్ల ఆసక్తి. స్వయం ఉపాధికి ప్రోత్సాహం. అదనపు ఆదాయ మార్గాలు. ఉద్యోగులకు ఇంక్రి మెంట్, బోనస్ లభించే అవకాశం, వైద్య ఆరోగ్య అవసరాలకు ఖర్చు. ఇంట్లో పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు. తల్లి ఆరోగ్యం మెరుగుపడుట, టీవీ, సినిమా కార్యక్రమాల పట్లఆసక్తి. వారంమధ్యలో విధుల నిర్వాహణలో అజాగ్రత్త. వ్యక్తిగత విషయాలకు, వృత్తి బాధ్యతలకు ఘర్షణ .



మకరం: Capricorn (ఉత్తరాషాఢ –2,3,4, శ్రవణం, ధనిష్ఠ –1,2):వారారంభంలో ఇరుగు పొరుగు, బంధువులు, పిల్లలు, ప్రియతములతో సంభాషణ. వినోద కాలక్షేపం. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు. క్రీ డలు సాంస్కృతి కార్యక్రమాలలో ఆసక్తి. పరీక్ష ఇతర పోటీలలో విజయం. సభలు సమావే శాల పట్ల ఆసక్తి. అభిమానులు అనుచరుల పెరుగుదల. చర్చలు, ఒప్పందాలు ఫలప్రదం. వారం మధ్య లో కోర్టు వ్యవహారాల వల్ల ఇబ్బంది.



కుంభం: Aquarius (ధనిష్ఠ–3,4, శతభిష, పూర్వాభాద్ర– వారారంభంలో గృహావసర వస్తువులు , ఇంటి పనుల కోసం ఖర్చు, ఇళ్ళ విక్రయాలలో లాభం,గృహనిర్మాణానికి నిధుల లభ్యత. పరోపకారం ఇంట్లో ఒకరికి ఆశ్రయం, ఒకరికి అనారోగ్యం. నూతన ఉద్యోగావకాశం. హోదా గౌరవం పెరుగుదల, తండ్రికి శుభం. పరిశోధనలు అధ్యయనాలకు ఖర్చు. వారం మధ్యలో షేర్లు , పెట్టుబడులలో నష్టం, రుణదాతలు , సంస్థలఒత్తిడి , ఆస్తి వివాదాలు, పిల్లల వల్ల అనవ సర ఖర్చు.



మీనం: Pisces (పూర్వాభాద్ర –4,వారారంభంలో పర్యటన, శుభ వర్తమానం, సోదరీ సోద రుల కలయిక. సంప్రదింపులు, చర్చలు, అగ్రిమెంట్లు, యూనియన్లు, సహకార సంఘాలు, రాజకీయ పార్టీలలో చేరిక, వాటిలో కీలక పాత్ర. ప్రభుత్వంతో పనుల సాఫల్యం. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత. ఉన్నత విద్యా వకాశాలు, వైజ్ఞానిక కార్యక్రమాలలో సత్ఫలితాలు, పెద్దలు ప్రముఖులతో పరిచయం. వారంమధ్యలో వృత్తిలో విరో ధుల వల్ల ఇబ్బంది.

న్యాయాన్ని, ధర్మాన్ని, సుఖ సంతోషాలను ఆఖరికి మనిషిలోని దైవత్వాన్ని కూడా యుద్ధం చంపివేస్తుంది. -చార్లెస్ వైనర్

ఆలయం

ప్రసిద్ధమైన ఎల్లోరా గుహలు మహారాష్ట్రలో ఉన్నాయి. హైదరాబాద్ నుండి మన్మాడుకు పోయే రైలు మార్గంలో ఉన్న ఔరంగాబాదు స్టేషన్‌కు 26 కిలోమీటర్ల దూరంలో ఎల్లోరా గుహలున్నాయి. అజంతా గుహలు కూడా ఇక్కడకు దగ్గరలోనే ఉన్నాయి. అందుకే అజంతా- ఎల్లోరా గుహల చిత్ర శిల్పాలు భారతీయ కళావేత్తలనే కాకుండా ప్రపంచ కళాకోవిదులను కూడా ఆకర్షించి ప్రశంసలు అందుకున్నాయి. ఇవి ప్రకృతి రమణీయతకు సాక్షిగా నిలచిన నదీ పర్వతారణ్య పరిసరాలలో ఉండడం ఒక విశేషం. ఆ పర్వత సానువులలో అడవి, పలు రకాలైన సెలయేర్లూ ఎంతో మోహనంగా అలరిస్తాయి. ఇలాంటి అందమైన ప్రదేశాలలోనే మునులు తపస్సు చేసుకునే వారేమో! ప్రకృతి కళోపాసకులు, శిల్పులు, బౌద్ధ భిక్షువులు ఇలాంటి సుందర ప్రదేశంలోనే ఆ కళాలక్ష్మికి నీరాజనాలు పలికి తరతరాలుగా పులకింపజేస్తున్నారు. సృష్టికే శోభనిచ్చేంతటి సౌందర్యం మన శిల్పకళకు ఉంది. అందుకే భారతీయ శిల్పకళను తెలుసుకుందామని, ఆ అందాలను ఆస్వాదించడానికి ఎందరో విదేశీయులు ఈ అజంతా- ఎల్లోరా గుహాలయాలకు వస్తుంటారు.

ఎల్లలు లేని సౌందర్యం ఎల్లోరా

అనేక శతాబ్దాలుగా ఎల్లోరా గ్రామం వెరూల్ అనే పేరుతో ప్రసిద్ధి గాంచింది. ఈ గ్రామం ప్రాచీన వాణిజ్య కేంద్రంగా పేరు పొంది, అరబ్, యూరప్ దేశాలనుండి ప్రజలు తమ వ్యాపార అవసరాలకు ఈ గ్రామాన్ని దర్శించే వారట.

ఎల్లోరా గుహాలయాల్లో శిల్ప సౌందర్యం: ఎల్లోరా కొండల్లోని 34 గుహల్లో శిల్పాలు చెక్కారు. హిందూ, బౌద్ధ, జైన మతాలకు చెందిన శిల్పరీతులు అన్నీ ఒకేచోట ఉండడం విశేషం. వీటిలో మొదటి 12 గుహలు బౌద్ధమతానికి చెందినవి. వీటిని ఐదో శతాబ్దం నుండి ఎనిమిదో శతాబ్దం మధ్యకాలంలో చెక్కారు. 13వ గుహ నుండి 29వ గుహ వరకూ హిందూమతానికి సంబంధించిన దేవతలూ, పౌరాణిక కథలను తెలుపుతాయి. ఇవి ఆరవ శతాబ్దం నుండి తొమ్మిదవ శతాబ్దంలో చెక్కినవి. 5 గుహలు అంటే 30 నుండి 34 గుహల వరకూ జైన మతానికి సంబంధించినవి. వీటిని ఎనిమిది- పది శతాబ్దాల మధ్య కాలంలో చెక్కినవి. ఈ గుహల్లో ఎక్కువ భాగం ధ్యానాది సాధనలు, విద్యను అభ్యసించడానికి వచ్చిన బౌద్ధ భిక్షువుల కొరకు ప్రత్యేక గదులుగా విభజింపబడ్డాయి. కొన్ని గుహలు రెండు అంతస్తులు, మరికొన్ని 3 అంతస్తులుగా గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేవిధంగా కట్టబడి ఉన్నాయి. ఈ ఎల్లోరా గుహలన్నింటిలో మొదటి గుహ చాలా ప్రాచీనమైనది. దీన్లో శిల్ప విన్యాసం చాలా నిరాడంబరంగా ఉంటుంది. రెండో గుహ శిల్పకళతో కూడిన ఒక చైతన్యశాలగా ఉంటుంది. దీన్లో బుద్ధుడి వివిధ మూర్తులు, బోధిసత్వుని మూర్తులున్నాయి. దీనిపై కప్పు 12 పెద్ద స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. ఈ గుహ గర్భాలయంలో సింహాసనాధీసుడై ఉన్న బుద్ధుని విగ్రహం ఉంది. ఈ శిల్పం చూపరులను ఆకట్టుకుంటుంది. మూడవ గుహలో బుద్ధుడిని మోస్తున్నట్లుగా విగ్రహాన్ని చెక్కారు. నాలుగవ గుహలో బుద్ధుడు బోధి వృక్షం కింద కూర్చున్నట్లుగా చెక్కారు. ఐదవ గుహ పెద్ద బౌద్ధ విహారశాల. ఇందులో 24 స్తంభాలున్నాయి. ఈ గుహ నుండి ఆరవ గుహలోకి వెళ్లే ద్వారం ఉంది. ఈ గుహ పడమటి భాగం శిథిలమైనా పక్కగోడల మీద పూజలందుకున్న బుద్ధమూర్తులు బారులు తీరి ఉన్నాయి. ఈ గుహల్లో ఒక ఆశ్చర్యకరమైన మూర్తి ఒకటి ఉంది. ఆమె వీణాపాణిగా ఉన్న సరస్వతీదేవి మూర్తి. తరువాత గుహలు సామాన్యమైనవి. 8వ గుహలోని గర్భాలయానికి చుట్టూ ప్రదక్షిణ మార్గం కూడా ఉంది. ఈ గుహలోనే బౌద్ధుల జ్ఞానదేవత మహా మయూరి అనే మూర్తిని చూస్తాము. దీని తర్వాత మనకు కనువిందు చేసే గుహ పదవ గుహ.

ఈ 10వ గుహనే విశ్వకర్మ చైతన్యమని అంటారు. ఎల్లోరాలో చైత్యశాల ఇది ఒకటే. ఇది గొప్ప శిల్ప విన్యాసంతో బౌద్ధ గుహాలయాలన్నింటికీ మకుటాయమానంగా వెలుగొందుతోంది. ఈ గుహాలయాన్ని విశ్వకర్మగుహ అని పిలుస్తారు. విశ్వకర్మ అనే శిల్పాచార్యుడు ఒక్కరాత్రిలోనే తన పరివారంతో ఈ గుహలో శిల్పాలను చెక్కాడుట. అందుకే ఈ గుహకు విశ్వకర్మ గుహాలయం అనే పేరు వచ్చిందని ఇక్కడ చెప్పారు. ఇక్కడ బుద్ధుని మూర్తి చాలా శాంతంగా, ధ్యాన నిమగ్నుడై ఎంతో సౌందర్యవంతంగా ఉంటుంది. అలాగే ఈగుహలో ఒక ప్రత్యేకత కూడా ఉంది. మనం ఒక ధ్వని చేస్తే అది ప్రతి ధ్వనించి ఆ ప్రతిధ్వనుల పరంపరలు మళ్లీ మనకే విన్పిస్తూ మెల్లగా తగ్గుతూ ఒక విధమైన ధ్వని సొంపుతో ముగుస్తాయి. అంతేకాక ఒక స్తంభాన్ని మనం మోగిస్తే ఇంకొక స్తంభం నుండి ధ్వని విన్పిస్తుంది. నిజంగా ఈ విశ్వకర్మ గృహాలయం చాలా వింత గొలుపుతుంది. 12వ గుహలో ధ్యానంలో ఉన్న బుద్ధుని పెద్ద విగ్రహం, ఈ విగ్రహం చుట్టూ బోధి సత్వ, భూదేవి పరివేష్టించి ఉంటారు. అంతేకాక ఇక్కడ ఉన్న పద్మపావు విగ్రహం చాలా సుందరంగా ఉంటుంది.

హిందూ మతగుహలు తరువాత 13వ గుహ నుండి 29వ గుహ వరకూ హిందూ మతానికి, హిందూ పౌరాణిక కథలను తెలిపే శిల్పాలతో ఉన్నాయి. వీటిలో 14వ గుహ రావణ పరాభావ శిల్పం అత్యద్భుతం. 15వ గుహలో నటరాజ శిల్పం, లింగం నుండి ఉద్భవిస్తున్నట్లుగా పరమేశ్వరుడు, ఆయనను స్తుతిస్తున్నట్లుగా బ్రహ్మ, విష్ణువుల శిల్పాలు అమోఘం. 16వ గుహ కైలాసగు హ అంటారు. ఈ కైలాసనాథ దేవాలయపు శిల్పం చాలా అద్భుతంగా ఉంది. ఈ దేవాలయం మొత్తం ఒకే రాతితో తొలిచి శిల్పించారు. అలాగే ఈ ఆలయం ముందు రాతి ధ్వజస్తంభం కూడా చాలా అద్భుతం. అలాగే 29వ గుహలో రావ ణుడు కైలాస పర్వ తాన్ని ఎత్తబోవడం, శివుడు తన పాదంతో పర్వతాన్ని నొక్కడం ఈ భావా లన్నీ స్పష్టంగా ఈ శిల్పంలో చూస్తాము.





మీ ఉద్యోగాల్లో మీకు ఒక అనుభవం ఎదురై వుంటుంది. ఉద్యోగాల్లోనే కాదు జీవితంలో కూడా. మీ పై అధికారుల్లో కొందరు మీరు తెలివిగా వుంటే సహించలేరు,సత్యంగా వుంటే తట్టుకోలేరు...వారు ఏది చెబితే దానికి గొర్రెల్లా తలూపుతూ తానా అంటే తందానా అనే వారినే చేరదీస్తారు.మిమ్మల్ని దూరంగా వుంచుతారు. మరి సత్యంగా వుంటే ప్రమాదం కదా? మన తెలివితేటల్ని ప్రదర్శిస్తే ఇబ్బందుల్లో పడిపోవల్సిందేనా?

స్వేచ్ఛని ప్రసాదించే రహస్యపథం

నేనో కథ విన్నాను అడవిలో ఒక రంగుల పిట్ట ఆనందంగా తిరిగేది. పాటలు పాడుతూ స్వేచ్ఛగా ఎగిరేది. అది వేటగాళ్ళకు దొరికింది. అంత అందమైన పిట్ట అంతఃపురంలో ఉండదగిందని వాళ్ళు ఆ పిట్టను రాజుగారికి తెచ్చిచ్చారు. రాజుగారు ఆ పిట్టను చూసి ఎంతో ఆనందించి ఆ వేటగాళ్ళను అభినందించి వాళ్ళకు పెద్ద మొత్తంలో డబ్బిచ్చాడు. ఆ రంగు పిట్టకోసం అందమైన, ఖరీదైన పంజరం తయారు చేయించాడు. అది వజ్రాల పంజరం. ఆ పక్షికి రకరకాల గింజల్ని, పళ్ళని ఆహారంగా పెట్టాడు. కానీ ఆ నిర్బంధానికి అవి రుచించలేదు. ఒక రోజు ఉదయం పూట దారిలో వెళుతూ ఒక సన్యాసి పాడే పాటని పక్షి వింది. ఆ పాటకు అర్థమేమిటంటే ఎవరు స్వేచ్ఛని





అందుకోవాలనుకుంటారో వాళ్లకి ఒకటే మార్గం. అది సత్యం పలకడం. ఎవరికి స్వాతంత్ర్యం కావాలో వాళ్లకు ఒకటే ద్వారం. అది సత్యం. సత్య మంటే ఏది కనిపిస్తూ ఉందో అదే సత్యం. ఉన్నదాన్ని ఉన్నట్లు చూడాలి. చూసినదాన్ని యథాతథంగా వ్యక్తీకరించాలి. అట్లాగే జీవించడానికి ప్రయత్నించాలి.

ఆ సన్యాసి పాటను జనం విన్నారో లేదో కానీ ఆ పక్షి విన్నది. ఒకరోజు ఎవరో రాజుగారి సందర్శన కోసం వచ్చారు. రాజుగారిని దర్శించాలంటే మొదట అధికారుల్ని సంప్రదించాలి. రాజుగారి అంతఃపురం ముందే వజ్రాల పంజరంలో రంగుల పిట్ట వుంది. దానికి సమీపంలో అధికారులు ఉండేవాళ్ళు. వచ్చిన వారు రాజుగారున్నారా?! అని అధికారుల్ని అడిగారు. అంతకు ముందే రాజుగారు ఎవరు వచ్చినా నేను లేనని చెప్పండి అని వాళ్ళను ఆజ్ఞాపించాడు. అందువల్ల అధికారులు వచ్చిన వాళ్ళతో లేరు. రాజుగారు ఏదో పనిమీద బయటికి వెళ్ళారు అని చెప్పారు. వచ్చిన వాళ్ళు తిరిగి వెళ్ళబోయారు. అంతలో అంతకు క్రితమే సత్యం గురించి విన్న రంగుల పిట్ట లేదు. వాళ్లు అబద్ధం చెప్పారు. రాజుగారు అంతఃపురంలోనే ఉన్నారు అంది. అధికారులకు అది అవమానంగా అనిపించింది. వాళ్ళు వెంటనే రాజుగారి దగ్గరకి వెళ్ళి జరిగింది చెప్పారు. రాజుగారికి రంగులపిట్టమీద పట్టరాని ఆగ్రహం కలిగింది. ఇక్కడ ఏది మాట్లాడాలో, ఏది మాట్లాడకూడదో తెలీని పక్షి ఇక్కడ ఉండడానికి వీలేదు. వెంటనే దాన్ని వదిలి పెట్టండి. పంజరం తెరిచి దాన్ని తరిమెయ్యండి అని ఆజ్ఞాపించాడు. వెంటనే అధికారులు పంజరం నుంచి పక్షిని బయటికి వదిలిపెట్టారు.పక్షి సత్యాన్ని పలికినందుకు స్వేచ్ఛని పొందింది.ఆనందంతో ఆకాశంలోకి ఎగిరింది. గిరికీలు కొట్టింది. పాటలు పాడింది. గంతులేసింది. చాలాసేపు ఆకాశంలో గిరికీలు కొట్టి ఒక చెట్టు కొమ్మమీద వాలింది. ఎప్పటినించో పక్షి పంజరం నించీ బయటికి వచ్చింది మొదలు అది ఆకాశంలో తిరిగేంత సేపూ గమనిస్తూ ఉన్న రామచిలుక నీకేమయినా పిచ్చా? స్వర్గాన్ని వదిలి నరకంలోకి వచ్చావు. సుఖాన్ని వదిలి దుఃఖంలోకి వచ్చావు. నువ్వు వదులుకున్నదేమిటో తెలుసా? నువ్వు వజ్ర పంజరాన్ని వదులు కున్నావు. అను నిత్యం పళ్ళు ఫలహారాలు నీ కాళ్ళ దగ్గరికి వచ్చేవి. వాటన్నిటినీ వదిలిపెట్టి పిచ్చిదానిలా వచ్చేశావు. సత్యం, అసత్యం ఈ చింత నీకెందుకు హాయిగా పంజరంలో ఉండి సుఖపడకుండా బయటకి వచ్చావు. దేనికయినా అదృష్టం ఉండాలి. నీకా అదృష్టం లేదు. అని వెళ్ళి పంజరంలో కూచుంది. పక్షిపోతే పోయింది. రామచిలుక వచ్చినందుకు

అధికారులు సంతోషించారు. అధికారులకు చిలుక పలుకులే కావాలి.

కానీ సత్యాన్ని పలికేవారు,ఆచరణలో పెట్టేవారు స్వేచ్ఛగా జీవించగలరు.సత్యంతో కూడుకున్న స్వేచ్ఛను మించిన మధురానుభూతి ఈ ప్రపంచంలో ఇంకోటి వుండదు.స్వేచ్ఛను ప్రసాదించేది రహస్య మంత్రం సత్యం.

సత్యాన్ని పలకడమే స్వేచ్ఛాజీవినానికి అసలు సిసలైన మార్గం.





జాతకం

కన్యారాశి లక్షణాలు

